నవతెలంగాణ 1
మెదక్
బుధవారం | 31 జులై 2024 | www.navatelangana.com

ఛలో హైదరాబాద్ కు తరలిన పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ-కొండపాక



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి కొండపాక మండలం నుంచి మంగళవారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బర్మ కొమురయ్య మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, బకాయి వేతనాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లె శ్రీనివాస్, జాలిగామ ప్రభాకర్, నాయకులు గొడుగు నారాయణ తదితరులు ఉన్నారు.

సబ్ రిజిస్టర్ లేక ఆగిన రిజిస్ట్రేషన్లు..

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండల కేంద్రంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయ సిబ్బంది బదిలీపై వెళ్లగా.. ఇక్కడికి వచ్చిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లలో ఒకరు మాత్రమే విధులకు హాజరవుతున్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయి సబ్ రిజిస్టర్‌ను కూడా నియమించకపోవడంతో రిజిస్ట్రేషన్లు జరగక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే సబ్ రిజిస్టర్‌ను నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఉన్న ఒక్క జూనియర్ అసిస్టెంట్ కూడా రిజిస్ట్రేషన్‌ల కోసం కార్యాలయానికి వెళితే సబ్ రిజిస్టర్ వచ్చిన తర్వాత రావాలని సమాధానం చెప్పడం కొసమెరుపు.

భారాలు మోపే ప్రభుత్వ విధానాలపై ఉద్యమించాలి

- సిద్దిపేట సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

ప్రజలపై భారాలు మోపుతున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. సిద్దిపేటలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగిన జిల్లా విస్తృత సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ.. మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో పేదలపై భారాలు వేస్తూ సంపన్నులకు, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తయార చేసిందన్నారు. పేదలపై భారాలు విపరీతంగా పెంచారని.. దాంతో పేద మధ్య తరగతి సామాన్య ప్రజానీకం అల్లాడిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. మతోన్మాద విధానాలను యథేచ్ఛగా అమలు చేస్తూ.. ప్రజల మధ్య వైశ్యమాలు సృష్టించి దళితులు, గిరిజనులు, మైనార్టీల, మహిళలపై దాడులను తీవ్రతరం చేస్తున్నారన్నారు. సింగరేణిని ప్రభుత్వ రంగం నుంచి వేరుచేసి ప్రైవేట్ శక్తులకు అప్పగించాలని వేలం పాట వేయడం దుర్మార్గమన్నారు. ఈ నిర్ణయాల వల్ల పేదలపై భారాలు పడే అవకాశం ఉందన్నారు. అంతేకాకుండా విద్యుత్తు రవాణా తదితర రంగాల్లో ప్రజలకు ఉచితంగా గానీ, సబ్సిడీల రూపంలో కానీ సేవలు అందించే పరిస్థితి ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై మోయలేని భారాలు మోస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ కీలక రంగాలలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అమలు చేస్తూ దేశ రక్షణకి, సమగ్రతకి ముప్పు వాటిల్లే చర్యలు చేపడుతున్నారన్నారు. ఈ నిర్ణయాల వల్ల ధనవంతులు మరింత ధనవంతులుగా మారతారు తప్పా.. ప్రజల అభ్యున్నతికి ఏమాత్రం ఉపయోగం ఉండదన్నారు. బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. విభజన హామీల అమలుకు ఏమాత్రం కేటాయింపులు చేయలేదన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ లాంటి పథకానికి కూడా నిధులు తగ్గించి నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ రూపొందించారన్నారు. కార్మికులు, కష్టజీవుల హక్కులను హరించి వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రజల్ని సమీకరించి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు కట్టుబడి నెరవేర్చాలని కేవలం మాటలతో కాలం గడపకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామి, రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శేట్టిపల్లి సత్తిరెడ్డి,గొడ్డుబర్ల భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, చొప్పరి రవికుమార్, బద్దిపడగ కృష్ణారెడ్డి, అమ్ముల బాల నరసయ్య, తిప్పారపు శ్రీనివాస్,అత్తిని శారద,దాసరి ప్రశాంత్, సింగిరెడ్డి నవీన, జాలిగపు శిరీష, తాడూరి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రపార్క్‌కు తరలివెళ్లిన పంచాయతీ కార్మికులు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం చేపట్టిన ఇంద్ర పార్క్ వద్ద ధర్నాకు నారాయణ రావుపేట, సిద్దిపేటరూరల్, అర్బన్ మండల గ్రామ పంచాయతీ కార్మికులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్‌వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని.. వేతనాల కోసం ప్రభుత్వమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. పీఆర్సి పరిధిలోకి గ్రామపంచాయతీ సిబ్బందిని తీసుకురావాలని, జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించి కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి నియమించాలన్నారు. జీవో నెంబర్ 51 ని సవరణ చేసి మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణిం చిన సిబ్బంది కుటుంబాలకు 10 లక్షలు నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న కార్మికులను అరెస్టు చేయడాన్ని సిద్దిపేట జిల్లా కమిటీ ఖండిస్తున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పోరాటన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి రాజనర్సు, ఎల్లవ్వ, లావణ్య, నరేష్, రాజు,శంకర్,శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

నవతెలంగాణ-కొండపాక

గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని హైదరాబాద్ మహాధర్నాకు బయలుదేరిన కార్మికులను ఎక్కడికి అక్కడ ముందస్తు, అక్రమ అరెస్టులు చేయడం తగదని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య ఖండించారు. గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న పనులను గుర్తించైనా వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్రామాలు గాని ప్రభుత్వం గాని నిలకడగా ఉంటాయని, లేని యెడల ప్రజల ఆగ్రహానికి గురిగాక తప్పదని మండిపడ్డారు. కరోనాకాలంలో వారి ప్రాణాలను అరచేతుల పెట్టుకొని గ్రామాలను శుభ్రపరుస్తూ ప్రజలకు కరోనా రాకుండా కాపాడారని గుర్తు చేశారు.కార్మికుల పట్ల ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీపర్పస్ విధానం తీసుకువచ్చి కార్మికుల ప్రాణాలను తీస్తున్నారన్నారు. అయినా కార్మికులకు ఎలాంటి బీమా సౌకర్యం ఇవ్వకుండా ఆరోగ్య బీమా వర్తింప చేయకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం తగదన్నారు. వెంటనే గ్రామపంచాయతీ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుపరచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో కార్మికులతో ప్రజలను మమేకం చేసి సమ్మె పోరాటాలకు పోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టులు..

నవతెలంగాణ-నిజాంపేట



ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునివ్వడంతో మంగళవారం ఉదయం నిజాంపేట పోలీసులు ఆశ వర్కర్లను అరెస్ట్ ముందస్తు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వప్న పుష్పతదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సీఎం చిత్రపటం బహుకరణ

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లిలో నూతన పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టిన మోహన్‌కు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలుకుతూ ముఖ్యమంత్రి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో నిష్పక్షపాతంగా సేవలను అందించాలని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రంజిత్ గౌడ్, నవీన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత...
రూ.769.07 కోట్లు

- ఉమ్మడి మెదక్ జిల్లాలో 80734 మంది రైతులకు లబ్ధి
- రూ.1.50 లక్ష వరకు రుణాలు మాఫీ
- రైతుల బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ
- ఆగస్టు రెండో వారంలో మూడో దశ అమలు
- రెండో దశలోనూ కొందరికి వర్తించని మాఫీ
- షరతుల్లేకుండా పంట రుణాలన్నీ మాఫీ చేయాలి: సీపీఐఎం

జిల్లా	రైతులు మొదటి దశ	మాఫీ రుణం కోట్లల్లో	రైతులు రెండో దశ	మాఫీ రుణం కోట్లలో
సిద్దిపేట	53137	రూ.290.24	31968	రూ.279.33
మెదక్	45882	రూ.241.82	21517	రూ.202.98
సంగారెడ్డి	51167	రూ.279.62	27249	రూ.286.76
మొత్తం	150186	రూ.811.68	80734	రూ.769.07

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రుణమాఫీ పథకంలో భాగంగా రెండో దశలో లక్షా 50 వేల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ అయ్యాయి. మంగళవారం అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు రెండో దశ రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మూడు జిల్లాలకు చెందిన కలెక్టర్లు, రైతులు రుణమాఫీ కార్యక్రమంలో పాల్గొన్నారు. జులై 30న రెండో దశలో లక్షా 50 వేల వరకు ఉన్న రుణాల్ని మాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం చేసి చూపింది. మూడో దశలో రూ.2 లక్షల వరకు ఉన్న రుణాల్ని ఆగస్టు రెండో వారంలో చేయనున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండో దశలో 80,734 మంది రైతులకు రుణాలు మాఫీ అయ్యాయి. రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ అయ్యాయి. అక్కడక్కడ కొందరు రైతులకు సాంకేతిక కారాణాల రిత్యా మాఫీ కాలేదంటున్నారు. రుణమాఫీ కాని రైతుల సమస్యల్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని వ్యవసాయ అధికారులకు ప్రభుత్వం ఆదేశించింది.

80734 మంది రైతులకు రూ.769.07 కోట్లు

ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా రుణమాఫీ రెండో దశ కార్యక్రమం నిర్వహించారు. మూడు జిల్లాల్లో కలిపి 80734 మంది రైతులకు రూ.769.07 కోట్ల రుణాల్ని మాఫీ చేశారు. మూడు జిల్లాల కలెక్టర్లు, వ్యవసాయ అధికారులు బ్యాంకుల వారిగా మాఫీ అయిన రైతులు, రుణమాఫీ సొమ్ము ఎంత అనే వివరాల్ని విడుదల చేశారు. సంగారెడ్డి జిల్లాలో 27249 మంది రైతులకు రూ.286.76 కోట్ల రుణాల్ని మాఫీ చేశారు. సిద్దిపేట జిల్లాలో 31968 మంది రైతులకు రూ.279.33 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. మెదక్ జిల్లాలో 21517 మంది రైతులకు రూ.202.98 కోట్ల రుణాలు మాఫీ అయ్యాయి. లక్షా 50 వేల వరకు బ్యాంకుల్లో ఉన్న పంట రుణాల్ని ప్రభుత్వం మాఫీ చేసింది. రుణాలు మాఫీ అయిన రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో మాఫీ డబ్బుల్ని జమ చేశారు.

రైతుల్లో హర్షం

మొదటి విడతలో లక్ష వరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేసిన ప్రభుత్వం రెండో విడతలో లక్షా 50 వేరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాలో మొదటి విడతలో 150186 మంది రైతులకు లక్ష వరకు బ్యాంకుల్లో ఉన్న పంట రుణం రూ.811.68 కోట్లను మాఫీ చేశారు. రెండో విడతలో మరో 80734 మంది రైతులకు లక్షా 50 వేల వరకు ఉన్న పంట రుణం రూ.769.07 కోట్లు మాఫీ చేశారు. రెండో విడతల్లో కలిపి మూడు జిల్లాల్లో 230920 మంది రైతులకు రూ.1580.75 కోట్ల పంట రుణాలు మాఫీ చేశారు. రెండు విడతల్లో లక్షలాది మందికి రుణమాఫీ కావడంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ రంగం కీలకంగా ఉంది. సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్ మూడు జిల్లాల్లోనూ వరి, పత్తి, ఇతర వాణిజ్య పంటల సాగు గణనీయంగా ఉంది. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న పెట్టుబడి ఖర్చుల రిత్యా బ్యాంకుల్లో పంట రుణాలు పొందుతున్నారు. గత ప్రభుత్వం లక్ష వరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేయగా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల్లో చెప్పిన విధంగా రూ.2 లక్షల వరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేస్తుంది. దీంతో రైతుల్లో అనూహ్య స్పందన కనిపిస్తుంది.



ఆందోళనలో రుణమాఫీ కాని రైతులు

మొదటి విడతలో లక్ష వరకు పంట రుణాల్ని మాఫీ చేశారు. అందులో చాలా మంది రైతుల పేర్లు లేవు. సంగారెడ్డి జిల్లాలో 53 ప్రాథమిక సహకార సంఘాలున్నాయి. అందులో సీడెడ్ సొసైటీలు 16 వరకు కొనసాగుతున్నాయి. వీటిల్లో 8 వేల మంది వరకు రైతులు రుణాలు పొందారు. వీరంతా గతంలో ఎస్‌బీహెచ్ బ్యాంకు కొనసాగినప్పుడు రుణాలు పొందారు. 2017 మార్చి 31న ఎస్‌బీహెచ్ ఎస్‌బీఐలో విలీనం చేశారు. అనంతరం ఎస్‌బీహెచ్ సీడెడ్ సొసైటీలకు రుణాల మంజూరు చేయలేదు. వాటిని చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రైతులకు నోటీసీలిచ్చారు. అయితే 2018 డిసెంబర్ 12 నుంచి 2023 డిసెంబర్ వరకు ఉన్న పంట రుణాల్ని మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే 2017 నుంచి సీడెడ్ సొసైటీలకు సంబంధించి రుణాలను రెన్యూవల్ చేయకపోవడంతో సీడెడ్ సొసైటీల రైతుల రుణాలు మాఫీకి నోచలేదు. అలాగే చాలా బ్యాంకుల్లో ఆధార్‌కార్డు లింక్ లేయకపోవడం, పేర్లు ఇతర వివరాల్లో తప్పులున్నాయని చెప్పి రుణమాఫీ వర్తించలేదు. రెండో విడతలో కూడా కొందరు రైతుల పేర్లు లేవని ఆందోళన వ్యక్తమవుతోంది.

షరతుల్లేకుండా రుణమాఫీ చేయాలి..

\- గొల్లపల్లి జయరాజు, - సీపీఐఎం జిల్లా కార్యదర్శి, సంగారెడ్డి

వ్యవసాయం కోసం రైతులు బ్యాంకుల్లో తీసుకున్న పంట రుణాల్ని ఏలాంటి షరతులు విధించకుండా మాఫీ చేయాలి. లక్ష వరకు ఉన్న రైతులకు మాఫీ చేసే విషయంలో అనేక కొర్రీలు పెట్టారు. దాని వల్ల లక్షలాది మంది రైతులు రుణమాఫీకి నోచుకోలేదు. బ్యాంకుల వద్ద ఆందోళన చేశారు. ఇప్పటికీ అనేక బ్యాంకుల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు. సహకార సొసైటీల్లో సభ్యులుగా ఉన్న రైతులకు ఇతర బ్యాంకుల్లో పంట రుణాలిచ్చారు. వాటిని కూడా మాఫీ చేయాలి. ఆధార్ లింక్, పేర్లల్లో తప్పులుండడం వంటి కారణాలు చూపి మాఫీ జాబితాల్లో అనేక మంది రైతుల పేర్లు లేవు. పంట సాగు కోసం తీసుకోబడిన రూ.2 లక్షల వరకు రుణాలన్నీ కూడా బేషరతుగా మాఫీ చేయాలి.

లాటరీ,లక్కీడ్రా పేరిట ఘరాన మోసం

- మండలంలో అనుమతులు లేని వ్యాపార కార్యకలాపాలు
- సామాన్యులు, కూలీ పని చేసేవారే టార్గెట్‌గా దందా
- నెల నెల ఏజెంట్లతో నగదు వసూళ్ల పర్వం
- గడువు ముగిసిన కస్టమర్లకు అందని బహుమతులు
- 1600 మందికి పైగా కస్టమర్లకు టోకరా
- ఏజెంట్ల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు

నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు. నిత్యం కూలీనాలీ పనులు చేస్తేగానీ ఇల్లు గడవని పరిస్థితి. అలాంటి సామాన్య ప్రజల ఆశలను ఆసరాగా చేసుకుని లాటరీ, లక్కీ డ్రా పేరునా ఘరానా మోసానికి పాల్పడిన ఘటన అలస్యంగా మండలంలో వెలుగులోకి వచ్చింది. సామాన్యులు తమ ఆశలను నెరవేర్చుకోడానికి అప్పు, సోప్పులు చేస్తుంటారు. వాటిని తీర్చుకోడానికి దొరికిన పనిని, ఎదురైనా కష్టాన్ని సైతం అధిగమిస్తుంటారు. ఐతే ఈ మధ్య కాలంలో సామాన్యులు, కూలీపని చేసేవారితో పాటు ప్రభుత్వ ఉద్యోగులు, రిటర్మెంట్ పూర్తైన వారిని ఆసరాగా చేసుకుని మండలంలో కొందరు బిజినెస్ చేస్తున్నారు. నెల నెల బహుమతులు, ఖరీదైన గిఫ్టులు ఇస్తామంటూ నెల చొప్పున నగదు కట్టించుకుంటూ ఆ డబ్బులను సులువుగా కాజేసేందుకు లాటరీ, లక్కీ డ్రా పేరిట పన్నాగం పన్ని తీర సమయానికి ఘరాన మోసానికి పాల్పడుతున్నారు. కష్టజీవులు వ్యాపారుల ఉచ్చులో పడి దాచుకున్న డబ్బు, కష్టపడి సంపాదించిన సొమ్మును పోగొట్టుకుని జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. గతంలో ఈ తరహా ఘటనలు జిల్లాలో జరిగినట్లు తెలుస్తోంది.

బోగస్ కంపెనీల పేరుతో వ్యాపారం

దుబ్బాక మండలంలో కొన్ని బోగస్ కంపెనీల పేరుతో వ్యాపార కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, కరీంనగర్ లాంటి పేరు మోసిన ప్రాంతాల నుంచి నిర్వాహకులు ఇక్కడికి వచ్చి మాటూ వేసి అనుమతులు లేకుండా దందాలు చేస్తున్నారు. లక్కీ డ్రా పేరుతో ప్రతి నెల బంగారం, కారు, వెండి, బైకులు, ఫ్రిడ్జ్, టీవీ, షింగ్ మిషన్, మొబైల్స్, క్యాష్ లాంటి బహుమతులు ఇస్తామని ఊరించే ఆఫర్లను ప్రకటించడంతో ఇదేదో ఆఫర్ బాగుందని సామాన్య ప్రజలు, కొలువులు, వ్యాపారం చేసేవారు ఈజీగా ఆకర్షితులయ్యారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు హైదరాబాద్‌కి చెందిన కొందరు కేజీబీఎన్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో 2019 లో ప్రభుత్వ అనుమతి తీసుకున్నారు. ఐతే ఆ కంపెనీ రిజిస్టర్ నెంబర్‌ను "ఏ వన్ ఫై ఎంటర్ప్రైజెస్ " పేరుతో ఓ బ్రోచర్ ముద్రించి, మా కంపెనీలో నెలనెల నగదు చెల్లిస్తే భారీ లాభాలు పొందుతారని మాయమాటలతో నమ్మించారు. ఆ కంపెనీ నిర్వాహకులు వారి వారీ బంధువులను, తెలిసిన వాళ్ళను ఏజెంట్లుగా చేసుకుని సుమారు 1800 మంది కస్టమర్లని పోగు చేసుకుని వ్యాపార కార్యకలాపాలు నిర్వర్తించారు. కస్టమర్ల నుంచి వసూలు చేసి డబ్బుతో మహబూబ్ నగర్ జిల్లాలో ఖాళీ స్థలాలు, దాబాలు, హోటళ్లను ఏర్పాటు చేశారని, మరికొందరు లగ్జరీ కార్లల్లో తిరుగుతూ తమను మోసం చేశారని బాధితులు వాపోతున్నారు. ఇలాంటి వారిపై అధికారులు స్పందించి చర్యలు తీసుకుని మోసపూరిత ఘటనలు పునరావృతమవ్వకుండా జిల్లాలో అధికారులు అవగాహన చెయ్యాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు సూచిస్తున్నారు.

రూ.25 కోట్ల 2 లక్షలు చెల్లింపు..

మండలంలోని పలు గ్రామాల్లో కేజీబీఎన్ ఎంటర్ప్రైజెస్ పేరుతో సామన్య , మధ్య తరగతి ప్రజల బలహీనతను క్యాష్ చేసుకునీ సుమారు 1800 మంది కస్టమర్ల నుంచి 14 నెలలు పాటు నెలకు రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ.25 కోట్ల 2 లక్షలను ఏజెంట్ల ద్వారా కస్టమర్లు నేరుగా చెల్లించారు. ప్రతి నెలకు సుమారు 5 గురికి బహుమతులు అందుతాయని కస్టమర్లకి ఏజెంట్ల ద్వారా తెలిపిన నిర్వాహకులు మొత్తం 14 నెలలకు గాను 60- 70 మందికి బహుమతులు ఇచ్చి మిగతా వారికి ఇవ్వాల్సిన బహుమతులు గడువు ముగిసిన ఇవ్వకుండా నిర్వాహకులు మొఖం చాటేస్తున్నారు.

ఏజెంట్ల చుట్టూ బాధితుల ప్రదక్షిణలు..

గడువు దాటినా బహుమతులు రాకపోవడంతో బాధితులు బహుమతుల కోసం ఏజెంట్ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నిర్వాహకులు తమను నమ్మించి మోసం చేశారని ఏజెంట్లు కస్టమర్లకు చెబుతూ, మేం ఎలాగైన మా ద్వారా వేసిన కస్టమర్లకు డబ్బులు ఇస్తామని సర్ది చెబుతున్నారు. గత నాలుగేళ్లుగా లాటరీ, లక్కీ డ్రా పేరుతో హైద్రాబాద్‌కి చెందినవారు ఈ దందా చేస్తున్నారనీ అసలు నిర్వాహకుడు ఎవరో తెలుసుకుని వారి నుంచి డబ్బులు, బహుమతి అందించేందుకు కొంత గడువు కావాలని ఏజెంట్లు చుట్టూ తిరుగుతున్న కస్టమర్లకు మరికొందరు హామీ ఇస్తున్నారు. ఏదీ ఏమైనా చివరికి అప్పుతెచ్చైన కస్టమర్లకు, బంధువులు,స్నేహితుల మధ్య ఉన్న సత్సంబంధాలను తొలిగిపోకుండా కొందరు ఏజెంట్లు ప్రయత్నాలు చేస్తున్నారు.



అడిగేందుకు వెళితే ఇంట్లో బందీ..

మండలంలో పలు గ్రామాల్లో 1800 మంది ద్వారా లక్కీ డ్రా లాటరీ పద్ధతిలో 14 నెలలు నగదు చెల్లించుకుని సంస్థ నిర్వాహకులు బోర్డు తిప్పేశారు. దీంతో హైద్రాబాద్లో ఉన్న నిర్వాహకులను కలిసేందుకు పలువురు ఏజెంట్లు కస్టమర్లను తీసుకొని హైద్రాబాద్ వెళ్లగా వారందరికీ ఓ వింత సంఘటన ఎదురైంది. సదురు నిర్వాహకుడు డబ్బులిస్తానని నమ్మించి ఇంట్లోకి తీసుకెళ్ళి వారందరినీ మాటల్లో పెట్టీ ఆ ఇంట్లోనే బంధించి పరారయ్యాడు. కేకలు వేయడంతో పక్కనున్న వారీ సహాయంతో భయటపడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఇన్వెస్టిగేషన్‌లో లోపాలుంటే సహించేది లేదు

- నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి

ఇన్వెస్టిగేషన్లో లోపాలు ఉంటే సహించేది లేదని, నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. అర్ధవార్షిక క్రైమ్ రివ్యు మీటింగ్‌లో భాగంగా సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో మంగ ళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగే షన్)లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులను పీటీ వారెంట్ ద్వారా కోర్టులో ప్రవేశపెట్టి సైబర్ బాధితులకు భాసటగా నిలవాలని సూచించారు. అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమిత లిమిట్‌లో వుండాలని, గ్రేవ్, నాన్-గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏవిధంగా ఇన్వెస్టిగేషన్ చేయాలనే విషయాలపై తగు సలహాలు మరియు సూచ నలు చేశారు. ప్రతీ కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా నిలవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి సారించి, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలను ఆక్సిడెంట్ పోర్న్ ఏరియాగా గుర్తించి, సైన్‌బోర్డులను ఏర్పాటు చేయించాలని సూచించారు. తరచూ వెహికిల్ చెకింగ్ నిర్వహిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా ఫేక్ నెంబర్ ప్లేట్స్, నెంబర్ ప్లేట్స్ మార్పు పై ప్రత్యేక దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, వాహనదారులతో మర్యాదగా మాట్లాడా లన్నారు. నేర నియంత్రణతో పాటు, జరిగిన నేరాలను చేదించడంలో ఉపయోగపడే సీసీ కెమెరాల ప్రాధాన్యతను ప్రజలకు వివరి స్తూ, స్వచ్ఛందంగా వారి గ్రామలలో, ప్రధాన కూడళ్లలో, సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రోత్సహిం చాలన్నారు. హైవేలు, ప్రధాన కూడళ్లలో, పార్కింగ్ ప్రాంతాల్లో, పెట్రోల్ పంపులు, ధాబాల ఎంట్రీ, ఎగ్జిట్ లలో హై రెజల్యూషన్ గల సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా సంభందిత యజమానులకు తెలియజేయాలని ఎస్‌హెచ్‌ఓలకు సూచించారు. జిల్లాలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు వివిధ సంఘాల వారు ముందుకు రావాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అందు బాటులో ఉంటూ, ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల ఆన్లైన్, మోసాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, నారాయణ ఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఐ.టి. సెల్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, జిల్లా ఇన్స్పెక్టర్స్, సబ్- ఇన్‌స్పెక్టర్స్ పాల్గొన్నారు.



సీఐటీయూ, ఆశా కార్మికుల అరెస్టులు సరికాదు

అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరు..

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య

నవతెలంగాణ-అమీన్‌పూర్



ఆశా కార్మికుల సమస్యల పరిష్కారానికి మంగళవారం రోజున చేపట్టిన 'ఛలో హైదరాబాద్' కార్యక్రమానికి వెళ్లకుండా సీఐటీయూ, ఆశా కార్మికులను అరెస్టులు చేసి నిర్బందించడం సరికాదని సీఐటీయూ రాష్ట కమిటీ సభ్యులు కే.రాజయ్య మండిపడ్డారు. కాగా అమీన్‌పూర్ పోలీసులు ఉదయం ఐదు గంటలకే ఆయన్ను ఇంటి దగ్గర అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో మాట్లాడుతూ.. ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం రాష్ట్రమంతటా సీఐటీయూ నాయకులను, ఆశా కార్మికులను అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను ఇచ్చిందని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయమని అడిగితే మహిళలు అని కూడా చూడకుండా అరెస్టు చేయడమేమిటనీ ప్రశ్నించారు, గత ప్రభుత్వం కూడా ఉద్యమాలను అణచివేసిందని, ధర్నాలు లేకుండా చేసిందన్నారు. ప్రజా పాలన అని చెబుతున్న ఈ ప్రభుత్వం కూడా ఇలాంటి చర్యలకు పూనుకోవడం సరికాదన్నారు. ఆశాల సమస్యలు ఇప్పటికైనా పరిష్కరించాలని.. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే అసలు ఉద్యమాలు రావనే విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు. ఆశా కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, పరీక్షను రద్దు చేయాలని, అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

'చలో హైదరాబాద్'కు వెళ్లకుండా ముందస్తు అరెస్టులు..

- పోలీస్ స్టేషన్లో బైండ్ ఓవర్
- సీఐటీయూ మండల కార్యదర్శి గౌరీ



నవతెలంగాణ-వెల్దుర్తి: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికై చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి మంగళవారం ఉదయం తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్న గ్రామపంచాయతీ కార్మికులతో పాటు సిఐటియు మండల కార్యదర్శి గౌరీ ముందస్తుగా వెల్దుర్తి పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బైండ్ ఓవర్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి గౌరీ మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారానికై నిర్వహించిన సభకు తరలి వెళుతున్న జీపి కార్మికులను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో బైండోవర్ చేయడం ప్రభుత్వానికి కార్మికుల పట్ల ఎలాంటి అభిప్రాయం ఉందో తేటతెల్లమైంది అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఏడు నెలలు కావస్తున్నా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. ఎన్నికల మేనిఫెస్టోలో గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని మల్టీపర్పస్ విభాగం రద్దు చేస్తామని ఇచ్చిన హామీలను మర్చిపోయారన్నారు. పెరిగిన ధరలతో కార్మికులు చాలీచాలని జీతాల తో రోజులు గడపాల్సిన వస్తుందన్నారు. ప్రతి కార్మికుడికి నెలకు 26వేల వేతనాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పారిశుద్ధ్య పనుల్లో ఉన్నప్పుడు ప్రమాదాలు జరిగితే ప్రమాద బీమా సౌకర్యం, రూ 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు పంచాయతీ సెక్రటరీ లు పంచాయతీ బడ్జెట్ నుంచి ఇన్సూరెన్స్ చేయించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం, గుర్తింపు కార్డులు, తదితర డిమాండ్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజయ్య, యాదయ్య, పెంటయ్య, దుర్గ ప్రసాద్, ఏసు, నర్సింలు, మానెమ్మ, యాదయ్య తో పాటు పలువురు గ్రామపంచాయతీ కార్మికులు ఉన్నారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. బొల్లారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. సబ్జెక్టు టీచర్స్ అందరూ 100శాతం పిల్లలు పాస్ అయ్యే విధంగా, మెలుకువతో విద్య ను బోధించాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మంగీలాల్ డీఈవోను పూలమాల, శాలువాతో సత్కారించారు.

సోనుసూద్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



బాలీవుడ్ నటుడు, సంఘ సేవకులు సోనుసూద్ జన్మదిన వేడుకల్లో బొల్లారం మున్సిపల్ యువత నాయకులు, సోనూ సూద్ చారిటీ సభ్యుడు వి.ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు. మంగళవారం ముంబై నగరానికి వెళ్లి సోనుసూద్ జన్మదినం సందర్భంగా ఆయన నివాసంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్న రియల్ హీరో సోనుసూద్ అని, ఆయన జన్మదిన వేడుకల్లో పాల్గొనడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సోనుసూద్ చారిటీ ద్వారా సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్టు చెప్పారు.

అద్దెకు టూరిజం కాంప్లెక్స్..

నవతెలంగాణ-ఝరాసంగం

మండల కేంద్రమైన ఝరాసంగంలో గల తెలంగాణ హరిత టూరిజం కాంప్లెక్స్‌ను నెలవారీ అద్దెపై లీజుకు ఇవ్వనున్నట్టు టూరిజం శాఖ అధికారులు ఉపేందర్ రెడ్డి తెలిపారు. ఆసక్తి గలవారు ఈ నెంబర్ లకు ఫోన్ చేసి 9849909075, 9010222242పూర్తి సమాచారం తెలుసుకోవాలని కోరారు.

ఘనంగా బాబురావు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-జోగిపేట



లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబురావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరిపారు. జోగిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందోల్‌లోని డబుల్ బెడ్ రూమ్‌ల వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ సీహెచ్.తిరుపతి హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. 120 మందికి పైగా పేదలు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు ఉదయం స్థానిక వీరహ నుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి 80 మందికి పులిహోర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మన్, లయన్స్‌క్లబ్ డిస్ట్రిక్ట్ సెక్రటరీలు డాక్టర్ అనంతరెడ్డి, ఆకుల రాంబాబు, క్లబ్ అధ్యక్షులు అల్లె శ్రీకాంత్, కోశాధికారి జి.సంతోష్ కుమార్ మాజీ అధ్యక్షులు ఎం.జగన్మోహన్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు రవిశేఖర్‌రెడ్డి, సభ్యులు పి.సంతోష్‌కుమార్, మల్లేశంలతో పాటు పలువురు పాల్గొన్నారు.

జైపాల్‌రెడ్డిని కలిసిన మా అంబీ మహిళా సేవా సమితి సభ్యులు



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలోని 'మా అంబీ మహిళా సేవా సమితి' సభ్యులు బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుల్లగూర్ల జైపాల్‌రెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. మా అంబీ మహిళా సేవా సమితికి తమ సంపూర్ణ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా తనవంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మా అంబీ మహిళా సేవా సమితి అధ్యక్షురాలు దుర్గావతి దేవి,దీనానాథ్,పరంశీల, పెద్ద ఎత్తున మహిళా సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రిలో అన్నదానం

నవతెలంగాణ-సంగారెడ్డి



'వి సర్వ్' నినాదంతో ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా.. ఇంటర్నేషనల్ డైరెక్టర్ ఘట్టమనేని బాబూరావు జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి ఆదర్శ అధ్యక్షులు జార్జ్ మ్యాత్యూ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ చైర్మెన్ శంకరి విజయేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా 400మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమములో క్లబ్ కార్యదర్శి నాయికోటి రామప్ప, జోన్ చైర్మెన్ లయన్ మంగళ పర్తి వెంకటేశం, సభ్యులు డైరెక్టర్లు రజనీకాంత్, జి.వెంకన్న, సభ్యులు ది.రామచంద్రం, బి.శ్రీనివాస్, ఏ.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి కేఎస్‌జీ సాయం



నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని ఊట్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సాయిలు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పటాన్చెరువు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్.. బాధితుడిని మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా నిలబడతానని కాటా శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఈ కార్యక్ర మంలో జిన్నారం మాజీ ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు వడ్డే కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చౌటకూర్ మండల కేంద్రంలో దొంగల బీభత్సం

నవతెలంగాణ-చౌటకూర్



మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి నగదు ఎత్తుకెళ్లారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన దాసరి సుగుణమ్మ తనం ఇంటికి తాళం వేసి రెండ్రోజుల క్రితం అమ్మవారి ఇంటికి వెళ్లింది. అయితే ఆ తర్వాతి రోజు తాళాలు పగుల గొట్టి ఉండటాన్ని స్థానికులు గమనించి.. ఆమెకు సమాచారం అందజేశారు. ఆమె ఇంటికొచ్చి పరిశీలించగా. అల్మారీలోని రూ.50 వేల నగదును దుండగులు ఎత్తుకెళ్లినట్టు గుర్తించింది. వెంటనే పుల్కల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దొంగలను త్వరలో పట్టుకుంటామని పుల్కల్ ఎస్ఐ క్రాంతి కుమార్ తెలిపారు.

రైతువేదికలో ఎరువుల సంచులు నిల్వ..



ఆగ్రహం వ్యక్తం చేసిన రైతులు

నవతెలంగాణ-చౌటకూర్

మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎరువుల సంచులు నిల్వ చేయడం పట్ల స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో విడత రైతు రుణమాఫీ పట్ల సంబురాలు చేసుకోవడానికి పలువురు రైతులు మండల కేంద్రంలోని రైతువేధిక వద్దకు వెళ్లారు. అయితే రైతువేదికలో ఎరువుల సంచులు నిల్వ చేసి ఉండడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నంతరం గోంగ్లూర్ రైతు వేదికలో వేడుకలు జరిపారు. చౌటకూర్ మండలంలో మొత్తం 328 మంది రైతులకు లక్షా 50 వేల లోపు రుణమాఫీ అయిందని అగ్రికల్చర్ ఆఫీసర్ తెలిపారు.

గుంజేటిలో ఘనంగా బోనాలు పండుగ

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని గుంజేటి గ్రామంలో ఆషాడ మాస బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. నైవేద్యాలతో మహిళలు డప్పు చప్పుల మధ్య బోనాలతో ఊరేగింపు వెళ్లి గ్రామదేవ తలకు సమర్పించారు. వర్షాలు మంచిగా పడి.. పాడి పంటతో రైతులు సుఖసంతోషంగా ఉండాలని అమ్మవార్లను మొక్కుకున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్ గ్రామంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు నేలమీద పడేలా ప్రమాదకరంగా ఉన్నాయి. పక్కనే బీటీ రోడ్డు.. దట్టమైన చెట్లు ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఈ రోడ్డు గుండా స్కూల్ బస్సు ఇతర వాహనాలు వెళ్తుంటాయి. కాబట్టి ఎలాంటి ప్రమాదం జరగకముందే వాటిని సరి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

జిల్లాలో కొత్తగా 331 మందిపై హిస్టరీ షీట్స్ ఓపెన్

- సత్:ప్రవర్తన కలిగిన రౌడీలు, కేడీలు, సస్పెక్ట్‌ల హిస్టరీ షీట్స్ క్లోస్
- గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనకు 8712656777కు సమాచారం అందించండి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి జిల్లాలో కొత్తగా 331 మంది నేరస్తులపై హిస్టరీ షీట్స్ ఓపెన్ చేసినట్టు ఎస్పీ రూపేష్ తెలిపారు. సత్:ప్రవర్తన కలిగిన వారి హిస్టరీ షీట్స్ క్లోజ్ చేసినట్టు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ఎస్ఎన్ఏబి 8712656777కు సమాచారం అందించాలన్నారు. గత 15 రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఉన్న రౌడీలు, కేడిలు, సస్పెక్ట్‌లకు సబ్-డివిజన్ల వారీగా కౌన్సిలింగ్ నిర్వహిస్తూ.. సత్:ప్రవర్తన కలిగి ఉన్న రౌడీలు, కేడిలు, సస్పెక్ట్‌ల హిస్టరీ షీటర్లను క్లోస్ చేశామన్నారు. అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా గంజాయి సాగు, అక్రమ రవాణా, రాబరీ, పగలు, రాత్రి దొంగతనాలు, కమ్యూనల్ అఫెండర్స్, మహిళలపై జరుగుతున్న నేరాలలో యాక్టివ్‌గా ఉన్న, అలవాటుపడిన 331 మంది నేరస్తులపై హిస్టరీ షీటర్లను ఓపెన్ చేసినట్టు వివరించారు. జిల్లాలో గంజాయి సాగు, అక్రమ రవాణా చేసినా, అమ్మినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అలవాటుపడిన నేరస్తులపై పీడీ యాక్ట్ నమోదు చేసి హిస్టరీ షీట్స్ ఓపెన్ చేస్తామన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల ఆనవాళ్ళు ఉంటే.. ఎస్ఎన్ఏబికి 8712656777ద్వారా సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించి, సామాన్య ప్రజల జీవన విధానానికి ఇబ్బందులు కలుగజేస్తూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, చట్టానికి లోబడి ఉన్నవారితో ఫ్రెండ్లీగా ఉంటామన్నారు. జిల్లా ప్రజలు విధిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, అత్యవసర సమయాలలో డయల్ 100 లేదా సంగారెడ్డి జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్‌నెంబర్ 8712656739ను సంప్రదించాలని సూచించారు. చుట్టూ జరిగే వివిధ రకాల నేరాల గురించి, అవగాహన కలిగించే ఉపయోగకరమైన అప్డేట్స్ కొంకు సంగారెడ్డి జిల్లా పోలీస్ వాట్సాప్ ఛానెల్ (https://whatsapp.com/channel/0029VadrmcM3WHTggBEusr0F)నుఫాలో అవ్వాలన్నారు.

ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-అమీన్‌పూర్



ప్రజలంతా ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలని అమీన్‌పూర్ తహసీల్దార్ పి.రాధ తెలిపారు. ప్రతీ సోమవారం నిర్వ హించే ప్రజావాణిలో ఫిర్యాదు చేసి సమస్యలను పరిష్కరించుకో వాలని కోరారు. కలెక్టరేట్‌లో నిర్వ హించే ప్రజావాణికి వెళ్లడం ఇబ్బంది అవుతుందని, అందుకే ప్రజలకు నేరుగా పరిపాలన అందించేందుకు ప్రజావాణిని ప్రతీ సోమవారం మండల కేంద్రాల్లోనే ఏర్పాటు చేసిన విష యాన్ని గుర్తు చేశారు. రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, విద్యా, వైద్యం, ఇతర సమస్యలు ఏమైనా ప్రజావా ణిలో ఫిర్యాదు చేసుకుని పరిష్కారం అయ్యేలా చూసుకోవాలన్నారు. ప్రజలకు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటున్నారని, దళారులు, మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా అప్ర మత్తంగా ఉండాలని తహసీల్దార్ రాధ సూచించారు. కార్యక్ర మంలో మండల పరిధిలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే భావితరాలకు మార్గదర్శకులు



నవతెలంగాణ-వట్‌పల్లి

ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని.. ఉపాధ్యాయులే భావితరాలకు మార్గదర్శకులు అని ఎమ్మెల్సీ కూర రఘోత్తం అన్నారు. మండల కేంద్రంలోని ఆర్ఎస్ ఫంక్షన్‌హాల్‌లో దేవునూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత కొన్నేండ్లుగా ఉపాధ్యాయుడిగా ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు. వృత్తిలో తనతోటి ఉపాధ్యాయులకు, సహకరించి న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఎంతటి ఉద్యోగస్తుడైనా విరమణ తప్పదని.. కానీ వృత్తిలో ఉన్నప్పుడు ఉద్యోగ ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఉన్నదన్నారు. అనంతరం అశోక్ కుటుంబాన్ని ఉపాధ్యాయ బృందం శాలువులతో ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర మాసపత్రిక అధ్యక్షులు మానయ్య, పలువురు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులపై ఉన్న దృష్టి.. సమస్యలపై ఎందుకు లేదు

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి

నవతెలంగాణ-సంగారెడ్డి



రాష్ట్ర ప్రభుత్వానికి అరెస్టులపై ఉన్న దృష్టి.. ప్రజా, కార్మిక సమస్యలపై ఎందుకు లేదని సీఐటీయూ నాయకులు ప్రశ్నించారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలనే డిమాండ్‌తో మంగళవారం చేపట్టిన 'ఛలో హైదరాబాద్'కు వెళ్లకుండా పోలీసులు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. కాగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరిలను సీఐటీయూ కార్యాలయం నుంచి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్క ర్లకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18,000 ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ ఐ సౌకర్యం, ప్రమాద బీమా కల్పించాలని, రిటైర్మెంట్ బెన్ఫిట్ తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గతేడాది ఆశాలు 15 రోజులపాటు సమ్మె చేస్తే.. సమస్యలు పరిష్కరిస్తామని ఆరోగ్య కమిషనర్ హామీ ఇచ్చారన్నారు. కానీ అది ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు. ఆశాలకు రూ.18000 ఇస్తామని.. ఇతర సమస్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మందు హామీ ఇవ్వడంతో పాటు.. మేనిఫెస్టోలో కూడా పొందుపరిచిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఆ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. ఆశాలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రతీనెలా 2వ తేదీన పారితోషికాలు చెల్లించాలని.. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్ జీవోను జారీ చేయాలన్నారు. ఆశాలకు ఏఎన్ఎం, జీఎన్ఎంగా ప్రమోషన్ కల్పించాలని కోరారు. ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం మానుకోవాలన్నారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశాల సమస్యపై ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకోవాలని.. లేని యెడల పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

గీతన్నల చైతన్య యాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 'గీతన్నల చైతన్య యాత్ర' వాల్‌పోస్టర్‌ను సంగారెడ్డిలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ మాట్లాడుతూ.. కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన సంఘం నాయకులను యాది చేసుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2న బొలగాని పుల్లయ్య 36వ వర్ధంతి నుంచి 18న సర్దార్ సర్వాయి పాపన్న 374వ జయంతి వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ప్రతీయేడు లాగానే ఈసారి కూడా చేపడుతున్నావన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆగస్టు రెండున హత్నూర మండలంలోని దేవులపల్లి గ్రామంలో గల సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం నుంచి ప్రారంభిస్తామన్నారు. జిల్లాలోని గౌడ సోదరులు, కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర బడ్జెట్లో గీత కార్మికుల సంక్షేమానికి రూ.5 వేల కోట్లు కేటాయించి టాడి కార్పోరేషన్‌ని సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై నెలకొల్పాలని కోరారు. కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన విధంగా జనగాం జిల్లాకు సర్వాయి పాపన్న పేరు పెటాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సం ఘం జిల్లా ప్రధాన కార్యదర్శిరమేష్ గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశం గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభు గౌడ్, సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో దక్కన్ టోల్వే ఆదర్శం

నవతెలంగాణ-జహీరాబాద్



సామాజిక సేవ చేయడంలో దక్కన్ టోల్వే ఎల్లవేళలా ఆదర్శంగా ఉంటుందని రీరిజినల్ కోఆర్డినేటర్ దినేష్ కుమార్ అన్నారు. సామాజిక బాధ్యత కింద జహీరాబాద్ పట్టణంలో డెక్కన్ టోల్వే.. ప్రభు త్వ జూనియర్ కళాశాలలో 6 ఆధునిక తరగతి గదులను నిర్మిం చిందన్నారు. మంగళవారం రోజున ఆ గదులను ప్రారంభించిన అనం తరం ఆయన మాట్లాడుతూ.. జాతీయ రహదారి 65పై గల డెక్కన్ టోల్వే, సంగారెడ్డి నుంచి మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్ర సరిహద్దు వరకు 145 కిలోమీటర్లు నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మించి నిర్వహిస్తున్నదన్నారు. విద్యాపరమైన మౌలిక సదుపాయాలు పెంపొం దించడం, నాణ్యమైన విద్యను అందించడం, విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సహించడం తమ ముఖ్య ఉద్దేశమన్నారు. భవిష్యత్తులో ఇంకా రెండు అంతస్తులు నిర్మించడానికి భవనాన్ని పటిష్ఠంగా నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజక్ట్ హెడ్ రాజేష్ విచారే, కళాశాల ప్రిన్సిపల్ సుమలత, అధ్యాపకులు, విద్యార్థులు, డెక్కన్ టోల్వే సిబ్బంది పాల్గొన్నారు.

మలి విడతలో 1282 మంది రైతులకు లబ్ది

నవతెలంగాణ-ఝరాసంగం



రైతు నేస్తం రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని బర్దిపూర్ క్లస్టర్ రైతు వేదికలో మలి విడతగా ఒక లక్ష యాభై వేయిల లోపు రుణాలు కలిగి ఉన్న రైతుల యొక్క రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులతో ముఖా ముఖీ చర్చలు జరపడానికి, రైతులకు సందేశం ఇవ్వడానికి వీడియో కాన్ఫరెన్స్ విధానాన్ని ఏర్పాటు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులతో మాట్లాడి.. వారికి ఉన్న సందేహాలకు సమాధానాలు ఇచ్చే ప్రక్రియను రైతులు వీక్షించారు. మండలంలోని 1282 మంది రైతులకు 1.5 లక్షలోపు రుణమాఫీ జరిగిందనీ మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వినోద్ కుమార్, సుకుమార్, సంపత్ కుమార్, హరికృష్ణ, రేణుక, శివప్రియా, జ్ఞానం, భారతి పీఏసీఎస్ చైర్మెన్ గౌసొద్దిన్, రైతులు వేణుగో పాలరెడ్డి, రమేష్ పటేల్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ రీసెర్చ్ ఫెలోకు ఆహ్వానం

నవతెలంగాణ-పటాన్‌చెరు

బయోటెక్నాలజీ ఇండస్ట్రీ రీసెర్చ్ అసిస్టెన్స్ కౌన్సిల్ (బీఐఆర్ ఏసీ) సౌజన్యంతో హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని రసాయన శాస్త్ర విభాగం, డెంగ్యూ ఫీవర్ కు సమర్థవంతమైన చికిత్సను అందించే లక్ష్యంతో చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. డెంగ్యూకి వ్యతిరేకంగా కొత్త చికిత్సా విధానాలకు మార్గం సుగమం చేసే వినూత్న పరిశోధనపై దృష్టి సారించేందుకు గాను మెడిసినల్ కెమిస్ట్రీ రంగంలో ఔత్సాహిక పరిశోధకులకు ఇదో మంచి అవకాశంగా ప్రధాన పరిశోధకుడు డాక్టర్ రాంబాబు గుండ్ల మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ప్రథమ శ్రేణిలో ఆర్గానిక్ లేదా మెడిసినల్ కెమిస్ట్రీలో మాస్టర్స్ డిగ్రీ (ఎమ్మెస్సీ) చేసిన వారు దరఖాస్తు చేయొచ్చన్నారు. అయితే సీఎస్ ఐఆర్-యూజీసీ-నెట్, గేట్, డీబీటీ లేదా ఐసీఎంఆర్ వంటి జాతీయ పరీక్షలకు అర్హత సాధించిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. జేఆర్ఎఫ్ ఎంపికైన అభ్యర్థికి (నెట్/గేట్ అర్హులకు) నెలకు రూ.31వేలతో పాటు ఇంటి అద్దె అలవెన్సు, అర్హత సాధించని వారికి నెలకు రూ.25 వేలతో పాటు ఇంటి అద్దె చెల్లిస్తామని, గరిష్ఠ వయో సరిమితి 35 ఏళ్లగా డాక్టర్ రాంబాబు స్పష్టీకరించారు. అర్హత గల అభ్యర్థులు వారు విద్యా ధ్రువీకరణ పత్రాలు, అనుభవ లేఖలు, కుల ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే)తో పాటు వారి బయోడేటాను డాక్టర్ రాంబాబు గుండ్ల, ప్రొఫెసర్, రసాయన శాస్త్ర విభాగం, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, హైదరాబాద్‌కు వారం రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాల న్నారు. వివరాల కోసం 98498699330 సంప్రదించాలని లేదా rgundla@gitam.eduకు ఈ-మెయిల్ చేయాలని సూచించారు. ఇంటర్వ్యూకు అర్హత సాధించిన వారికి ఈ-మెయిల్ ద్వారా సమాచారం తెలియజేస్తామని, అయితే ఇంటర్వ్యూకు హాజరు కావడానికి ఎటువంటి ప్రయాణ భత్యం (టీఏ) లేదా రోజువారీ భత్యం (డీఏ) చెల్లించబోమని డాక్టర్ రాంబాబు పేర్కొన్నారు.

అధ్వాన్నంగా పట్టణ పార్కులు

- కనీస సౌకర్యాలు కరువు..
- సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్
- రెండోరోజు బస్తీబాటలో పార్కుల పరిశీలన

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ పట్టణంలోని పలు పార్కుల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని.. అధ్వాన్నంగా తయారయ్యాయని సీపీఐ(ఎం) ఏరియా కమిటీ సభ్యులు ఎస్.మహిపాల్ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే వాటిని అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. బస్తీబాటలో భగంగా రెండోరోజైన మంగళవారం పట్టణంలోని పలు కాలనీల్లో గల పార్కులను సందర్శించారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ..జహీరాబాద్ పట్టణంలో పార్కులను అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దాంతో కనీస సౌకర్యాలు లేక అధ్వానంగా తయారయ్యాయన్నారు. వెంటనే అధికారులు స్పందించి.. పార్కులను అధికారులు సందర్శించాలన్నారు. అదేరకంగా జహీరాబాద్ పట్టణంలో పెద్దఎత్తున భవన నిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారని వారికి కనీస సౌక ర్యాలు కూడా లేవన్నారు. చట్టం ప్రకారం ప్రకారం వారికి అడ్డా కేటాయించి, సౌకర్యాలు కల్పించాలన్నారు. రోజు పని కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో పార్టీనాయకులు నరేష్, సలీమొద్దీన్,రాజు తదితరులున్నారు.

59జీ.వో కింద అర్హులైన వారి ఇండ్లు క్రమబద్ధీకరించాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



59 జీ.వో కింద డబ్బులు చెల్లించిన అర్హులైన వారి ఇళ్లను అప్పటి నిబంధనల ప్రకారం వెంటనే క్రమబద్ధీకరించాలని బొల్లారం బీజేపీ పట్టణ శాఖ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఒకరోజు నిరాహార దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..బీఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు డబల్ బెడ్ రూములు ఇస్తామని ఎవరికీ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. చాలా చోట్ల 59 కింద అర్హులైన పేదలకు నెల రోజుల్లోపు ఇల్లు క్రమబద్ధీకరణ చేయాలన్నారు. అంతకువయందు కేజెఆర్ ఆనంద్ కృష్ణరెడ్డి మాట్లాడుతూ.. 2016, 2018, 2023లో ఎంతోమంది పేదలు 59 జీ.వో కింద ఇళ్ల క్రమబద్ధీకరణ కోసం పుస్తెల తాళ్లు అమ్మి మరీ డీడీలు తీశారన్నారు. కానీ భూములు క్రమబద్ధీకరణ చేయక పోవడంతో పేద ప్రజలు రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. నెల రోజుల్లోగా ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి టీ.మేఘన రెడ్డి, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి డి. ప్రవంతిరెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు టీ.రవీందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు జి.రాఘవేంద్ర రెడ్డి, ఎడ్ల రమేష్, ప్రతాప్ రెడ్డి, రాజశేఖరరెడ్డి, బి.రాజు, ఉపాధ్యక్షులు శివ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : జీ.ఓ 59 బాధితులతో కలిసి బీజేపీ మండల ఉపాధ్యక్షుడు కావలి ఐలేష్ ఒక్కరోజు నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ దీక్షకు బీజేపీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు పలువు గోవర్ధన్‌రెడ్డి, జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్‌లు హాజరై సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు గిద్దె రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు వి.ప్రతాప్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తది తరులు పాల్గొన్నారు.



ఆషాడ మాసం చివరి పూజలు..

నవతెలంగాణ-సంగారెడ్డి

ఆషాడ మాసం చివరి మంగళవారాన్ని పురస్కరి ంచుకొని సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి మంగళవారం శాఖంబరి అలంకరణ నిర్వహిం చారు. వివిధ రకాల కూరగాయలతో అమ్మవారిని ప్రత్యే కంగా అలంకరిం చారు. దేవాలయ కమిటీ చైర్మెన్ తోపాజి అనంతకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమా లను జరిపి ంచారు. బగలాముకేదేవి ఉపాసకులు క్రాంతి పటేల్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజా కార్యక్ర మంలో కార్యదర్శి రాజు, కోశాధికారి మల్లేశం, ఉపాధ్యక్షులు రాధా కిషన్, కార్యనిర్వా హక కార్యదర్శి విద్యాసాగర్, మహిళా సభ్యులు తోపాజీ తేజవతి పాల్గొన్నారు.

రెండో విడత రుణమాఫీతో అన్నదాతల హర్షం



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన రెండో విడత రుణమాఫీ హామీ నెరవేర్చిందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో టెలి కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి మాట్లాడే సమావేశాన్ని వ్యవసాయ అధికారులతో కలిసి రైతులు వీక్షించారు. రెండో విడత రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలన్నీ తూచా తప్పకుండా నెరవేరుస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజల మధ్యలోనే ఉంటూ ప్రజల బాగోవులు తెలుసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి ప్రజల చేత మన్ననలను పొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, మల్లేశం, హనుమేష్, పోతిరెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తోపాటు రైతులు పాల్గొన్నారు.

19వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-నర్సాపూర్

కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణం చేపట్టొద్దని నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కొండ పోచమ్మ భూ నిర్వాసితులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు 19వ రోజుకు చేరాయి. అయితే 19వ రోజు మంగళ వారం చిన్న చింతకుంట, బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన రైతులు దీక్షలో కూర్చున్నారు. దీక్షలో కూర్చున్న వారిలో రైతులు నరసింహారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, సత్యం గౌడ్, రామకృష్ణ, మల్లేశం, పోచయ్య పాల్గొన్నారు.

రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులు, బ్యాంక్ అధికారులు సమన్వయం పాటించాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలిఘనాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు రాజు చేయడమే ప్రభుత్వ ద్యేయం అని, రుణమాఫీ 2024లో భాగంగా రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతుల ఖాతాల్లో రుణమాఫీ నిధులు విడుదలలో భాగంగా రెండో విడత లక్ష యాభై వేల లోపు పంట రుణం కలిగిన రైతులకు నిధుల విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. మంగళవారం సమీకృత కలెక్టర్ భవన సముదాయం మీటింగ్ హాల్ నందు రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతును రాజు చేయాలనే ఉద్దేశంతో రైతుకు సరైన సమయంలో రుణమాఫీ చేయడం ద్వారా తన పెట్టుబడి ఖర్చులకు ఎరువులు, పురుగుమందుల అవసరాలకు రుణమాఫీ నిధులు పనికి వస్తాయని క్షేత్రస్థాయిలోని రైతులను రుణ విముక్తి చేయాలనే సదుద్దేశంతో ప్రభుత్వం కృత నిశ్చయంతో రుణమాఫీ నిధులను విడుదల చేశారన్నారు. రెండు లక్షల లోపు రుణాలు కలిగిన రైతులకు కూడా త్వరలోనే నిధులు విడుదల చేస్తాయని, మొదటి విడతలో భాగంగా జిల్లాలోని 47,968 మంది రైతులకు 238.81 కోట్ల నిధులు జమ చేశారని ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిల్లాలోని 21,517 మంది రైతులకు రూ.202.98 కోట్ల నిధులు విడుదల చేశారని, రెండు విడతల్లో జిల్లా వ్యాప్తంగా 69,495 మంది రైతులకు రూ.441.79 కోట్ల నిధులు జమ చేశారని తెలిపారు. రుణమాఫీకి సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న ఫిర్యాదులున్న క్షేత్రస్థాయిలో వ్యవసాయ విస్తీర్ణాధికారి మండల స్థాయిలో మండల వ్యవసాయ అధికారి, జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాల్లో ప్రత్యేక ఫిర్యాదు విభాగాలు ఏర్పాటు చేయడమైందన్నారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు రుణమాఫీ అందే విధంగా పటిష్ట చర్యలు చేపడుతున్నామని, రైతులు ఎలాంటి అపోహలకు పోకుండా తమకు రుణమాఫీ సంబంధించిన సందేహాలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా నివృత్తి చేసుకోవాలని తెలిపారు. రుణమాఫీ జరిగిన రైతుల ఖాతాలను రెన్యువల్ చేసి రైతులకు కావాల్సిన డబ్బులను వెంటనే విడుదల చేయాలని బ్యాంకర్లను కోరారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు అందుబాటులో ఉంటూ రైతులకు రుణమాఫీకి సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తూ రుణమాఫీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతులకు బ్యాంకు అధికారులకు మధ్య సమన్వయపరదాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్, జిల్లా సహకార శాఖ అధికారి కరుణ లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మూర్తి, జిల్లా వ్యాప్తంగా ప్రాథమిక సహకార సంఘం చైర్మెన్లు అదనపు వ్యవసాయ సహాయ సంచలకులు, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ప్రాథమిక సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



పాలాటలో సివిల్ రైట్స్ డే



నవతెలంగాణ-మనోహరాబాద్

మానవ హక్కులకు భంగం కలిగించే విదంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన చర్యలుంటాయని మనోహరాబాద్ ఆర్ఐ దీక్షిత్, ఎస్ఐ సుబాష్‌గౌడ్‌లు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పాలాట గ్రామంలోని ఎస్‌సి కాలనీలో సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రెండు గ్లాసుల పద్ధతిని కొనసాగిస్తున్నారా అంటు అడిగి తెలుసుకున్నారు. కుల వ్యవస్థ కొనసాగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇప్పటి వరకు ఎలాంటి అంటరాని తనం లేదంటూ కాలనీ వాసులు తెలిపారు. తామంతా కలిసి మెలసి ఉంటున్నట్టు వారు పేర్కొన్నారు. ఎవరైనా అంటరానితనాన్ని పాటిస్తే వారిపై చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రైతుల పక్షాన కృతజ్ఞతలు



నవతెలంగాణ-తూప్రాన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన 2వ విడత రుణమాఫీలో భాగంగా రూ.7 వేల కోట్లు రైతు రుణమాఫీ నిధులు విడుదల చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి రైతుల పక్షాన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ 2వ విడత రుణమాఫీ 1.5 లక్షల రైతులకు రుణమాఫీ కానుందన్నారు. దీంతో ఆరున్నర లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. తెలంగాణ రైతాంగానికి 2వ విడత రుణమాఫీ చేస్తున్న ఆర్థిక శాఖ మాత్యులు బట్టి విక్రమార్కకు,ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి, తెలంగాణ రైతన్నల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోనే తెలంగాణ రైతులు అభివృద్ధి చెందుతారన్నారు. ప్రజా ప్రభుత్వానికి రైతులు అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు భాగ్యరాజ్ విజ్ఞప్తి చేశారు.

టిప్పర్‌ను సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు



నవతెలంగాణ-మనోహరాబాద్

మండలంలోని కొండాపూర్ శివారులో అక్రమంగా మట్టి దందా కొనసాగుతున్నట్టు కొండాపూర్ గ్రామానికి చెందిన నవీన్‌కుమార్, రంగాయిపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్‌లు తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. దాంతో తహశీల్దార్ చంద్రశేకర్‌రెడ్డి ఆదేశాలతో ఆర్ఐ దీక్షిత్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. దాంతో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ఒక టిప్పర్‌ను పట్టుకుని సీజ్ చేసినట్టు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వాహనలను సీజ్ చేయనున్నట్టు తహశీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.

అనుమతి ఉన్న సర్వే నంబర్ కాకుండా ఇతర నంబర్ నుండి మట్టిని తరలిస్తున్నారు

- పరిమితికి మించి లోతుగా తీస్తున్నారు
- అక్రమ మట్టి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి
- తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన కొండాపూర్ గ్రామ ప్రజలు



నవతెలంగాణ-మనోహరాబాద్

మైనింగ్ పర్మిషన్ తీసుకున్న సర్వే నంబర్‌లో కాకుండా వేరే సర్వే నంబర్ నుంచి అక్రమంగా పదుల సంఖ్యలో టిప్పర్లను ఏర్పాటు చేసి పెద్ద ఎత్తున మట్టిని తరలిస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకుని వాల్టా చట్టాన్ని కాపాడాలంటూ కొండాపూర్ గ్రామ ప్రజలు తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన మంగళవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో చేశారు. కొండాపూర్ గ్రామానికి చెందిన నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం రంగాయిపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 231లో నుంచి మట్టిని తరలించేందుకు మైనింగ్ పర్మిషన్ తీసుకున్నట్టు తెలిపారు. ఆ సర్వేనంబర్‌లో మట్టి అయిపోవడంతో మరో సర్వే నంబర్ 154లో నుంచి అదే పర్మిషన్ చూపిస్తూ అక్రమంగా మట్టిని తరలిస్తున్నట్టు తెలిపారు.గతంలో కూడా అధికారులకు ఫిర్యాదు చేసినా పర్మిషన్ ఉందంటూ వారు పట్టించుకోలేదని ఇప్పుడు పర్మిషన్ ఒక నంబర్‌లో ఉంటే మరో నంబర్ నుంచి మట్టిని తరలిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.

రెండో విడత రైతుల రుణమాఫీపై హర్షం

- కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు రమావత్ వినోద్



నవతెలంగాణ-నిజాంపేట

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానన్న మాట నిలబెట్టుకున్న రైతుల పక్షపాతి సీఎం రేవంత్ రెడ్డి అని, రెండో విడత రైతుల రుణమాఫీ పై నిజాంపేట మండల యూత్ అధ్యక్షులు రమావత్ వినోద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2 లక్షలు ఏకకాలంలోనే రుణమాఫీ చేసి రైతుల రుణ ఖాతాలో జమ అవుతుందని పేర్కొన్నారు. ఇది రైతు పక్షపాతి ప్రభుత్వమని మరోసారి నిరూపించుకున్నారని, తెలంగాణలోని చారిత్రాత్మకమైన ఈ రైతు రుణమాఫీ కార్యక్రమం గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని రైతును రాజు చేయడమే లక్ష్యంగా పార్టీ ముందుకు పోతుందన్నారు.రూ.లక్ష రుణాలు ఉన్న రైతులకు రుణ నిధులు ఖాతాలో నేరుగా జమవుతున్నాయని, రెండో విడతలో 1.50 లక్ష లోపు రుణాలు ఉన్న రైతుల ఖాతాలో జమ అయ్యాయని, ఆగస్టు 15 లోపు రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికీ మాఫీ చేస్తున్నారన్నారు. రైతులకు విడతల వారీగా రెండు లక్షల రుణమాఫీ చేసి రైతుల పక్షాన నిలిచిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

అంబేద్కర్ వర్సిటీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు

- ప్రిన్సిపల్ డా.హుస్సేన్



నవతెలంగాణ-మెదక్ టౌన్

అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ డిగ్రీ (బీఏ, బీకాం, బీఎస్సీ) మొదటి ఏడాది కోర్సుల్లో 2024-25 విద్యా ఏడాది ప్రవేశాలకు తెలంగాణ రాష్ట్రంలో అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల అయినట్లు 2024 ఆగస్టు 18న చివరి తేదీ అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా డిగ్రీ కోర్సుల్లో చేరడానికి ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన వారు అర్హులని తెలిపారు. విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను ఆఫీషల్ వెబ్ సైట్‌లో పొందొచ్చని వెల్లడించారు. ద్వితీయ, తృతీయ ఏడాది చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును ఆగష్టు 18వ తేదీ లోపు ఆన్ లైన్‌లో చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేక పోయిన కూడా ఆగస్టు 18వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్ లైన్‌లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు, ఆన్ లైన్‌లో నమోదు తదితర అంశాలపై సందేహాలుంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల మెదక్‌లోని అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని లేక విశ్వవిద్యాలయ హెల్ప్ డెస్క్ నంబర్లు: 7382929570, 580, 040-23680290, 291, 294, 295 టోల్‌ఫ్రీ నెం.18005990101 లో సంప్రదించొచ్చని సూచించారు. డిగ్రీ ఓల్డ్ బ్యాచ్ విద్యార్థులు రెండో, మూడో సంవత్సరంలో ఫీజు సకాలంలో చెల్లించలేక పోయిన వారు, 2015-16 విద్యా ఏడాది నుంచి 2023-24 వరకు అడ్మిషన్ పొందిఉంటే నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డ్ లేక ఆన్ లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించొచ్చు అని వివరించారు. ట్యూషన్ ఫీజు చెల్లించడానికి చివరి తేది 2024 ఆగష్టు 18. ఈ విషయంలో ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డా.తిరుమల్ రెడ్డిని సంప్రదించగలరు.

ప్రత్యేక దృష్టితో వ్యవసాయం చేస్తే అత్యధిక లాభాలు



నవతెలంగాణ- కౌడిపల్లి

శిక్షణ తీసుకున్న యువ రైతులు ప్రత్యేక దృష్టితో వ్యవసాయం చేస్తే అత్యధిక లాభాలు ఉంటాయని సినీ నిర్మాత సురేష్ బాబు పేర్కొన్నారు. మంగళవారం కౌడిపల్లి మండలం తునికి రామానాయుడు విజ్ఞాన జ్యోతి 29వ స్నాతకోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ నిర్మాత సురేష్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రజలు గ్రామాలు వదిలిపెట్టి పట్టణాల దారి పడుతుండడంతో వ్యవసాయం చేయక తినడానికి తిండి కరువైతుందన్నారు. పట్టణాలలో ఉండే వారికి చాలా కష్టాలు ఉంటాయని కలుషిత నీరు, పీల్చే గాలి, వ్యాధులతో అస్వస్థతలకు గురవుతున్నారని భవిష్యత్తులో వ్యవసాయం దిక్కవుతుందని అందరూ వ్యవసాయంపై మొగ్గుచూపాలన్నారు. వ్యవసాయం చేసే వారికి రామానాయుడు ఇన్స్ ట్యూట్ తరఫున సపోర్టుగా ఉండి సలహాలు, సూచనలు అందిస్తు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వ స్కీమ్‌లు రైతులు సద్వినియోగం చేసుకోవడం లేదని, సద్వినియోగం చేసుకుంటే వ్యవసాయానికి భవిష్యత్తు ఉంటుందన్నారు. జీవితంలో బద్ధకం లేకుండా కష్టపడి, ఆలోచనతో వ్యవసాయం చేస్తే సక్సెస్ వస్తుందన్నారు. ఆలోచన, కష్టం వృథా పోకుండా ఏదో ఒక రోజు రైతే రాజు అన్న పదానికి నిజం అవుతుందని తెలిపారు. ప్రకృతిలో మామిడి చెట్టుతో చాలా లాభాలు ఉన్నాయని తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి వచ్చే పంటల వైపు రైతులు మొగ్గుచూపాలన్నారు. 29వ స్నాతకోత్సవం సందర్భంగా రామానాయుడు సంయుక్త నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో ఆరు నెలలు ఉచిత వ్యవసాయ శిక్షణ పొంది పూర్తి చేసుకున్న 36 మంది విద్యార్థినీ విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. రామానాయుడు విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ లో గ్రామీణ స్థాయి నిరుపేద విద్యార్థులకు వ్యవసాయ కోర్సులలో ఉచితంగా శిక్షణ కల్పించి, ఉపాధి కల్పించడమె లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులు గ్రామాల్లోకి వెళ్లి తోటి రైతులకు వ్యవసాయంపై మెలకువలు అందించడంతోపాటు దిగుబడి వచ్చే పంటలపై అవగాహన కల్పించినప్పుడే భవిష్యత్తు ఉంటుందన్నారు. రాబోయే తరానికి వ్యవసాయమే ఆధారంగా నిలుస్తుందని ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేయాలని అప్పుడే తినడానికి తిండి లభిస్తుందని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు అడ్వైజరీ కమిటీ సభ్యులు అచ్యుత రాంప్రసాద్, నూజివీడు సీడ్స్ డైరెక్టర్ వెంకటరావు, విజ్ఞాన జ్యోతి ఉపాధ్యక్షుడు దుర్గ ప్రసాద్, రామానాయుడు అడ్వైజరీ కమిటీ మెంబర్ హరిచంద్ర ప్రసాద్, నూజివీడు జనరల్ మేనేజర్ వెంకట్రావు, గజనాథ్ బిరాదార్, మౌచుమే కొన్వార్ గోగోయి, రామానాయుడు విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ అర్జున్ రావు, సిబ్బంది జగదీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

బాలల హక్కులను రక్షించడం అందరి బాధ్యత

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద



నవతెలంగాణ-మెదక్ టౌన్

ప్లాన్ ఇండియా నూతన ఎన్జీవోను మెదక్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మీ శారద జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె మాట్లాడుతూ బాలల హక్కులను రక్షించడం, ఈ ప్లాన్ ఇండియా అనేది అందరు స్టాక్ హెూల్డర్స్ తో, డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్‌తో, డిస్ట్రిక్ట్ హెల్త్ డిపార్ట్మెంట్‌తో, సీడబ్ల్యుసీ, సీడీపీఓ, పోలీస్ డిపార్ట్మెంట్ తో కలిసి పని చేస్తుంది అని చెప్పారు. ఈ సంస్థ అనేది బాలల పైన లైంగిక దాడులు జరగకుండా చూస్తుందని చెప్పారు. పిల్లలు తప్పు దారిలో వెళ్లకుండా ఉండాలంటే ముందుగా జరిగే తప్పును చెప్పాలి. ఇంస్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియాలో ఫోటోలు షేర్ చేయకూడదని, పిల్లలకు ఫోన్లు ఇవ్వరాదని తెలిపారు. కనీస వివాహ వయస్సు వచ్చే వరకు పెళ్లి చేయకూడదని, మాయ మాటలకు లొంగ కూడదని, బాలలమీద లైంగిక అత్యాచారాలకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిమీద ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మెదక్ రిటా లాల్చంద్, మెదక్ డీడబ్ల్యూఓ బ్రహాజీ, మెదక్ ఏరియా హాస్పిటల్ సైకియాట్రిస్ట్ దుర్గ, ప్లాన్ ఇండియా టెక్నికల్ అడ్వైసర్ మానబ్ రాయ్, ప్లాన్ ఇండియా సీనియర్ లీడ్ సుధీర్ రాయ్, ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ ఆఫీసర్ సుజాత రాజ్, ప్లాన్ ఇండియా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ రాహుల్, ప్లాన్ ఇండియా సోషల్ వర్కర్ వెంకటేశ్వర్లు, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ మధు సుధన్ గౌడ్, షీటీం మెంబర్లు విజయ్, ప్రమీల, సిబ్బంది, భరోసా సెంటర్ మెంబర్లు, సఖి సెంటర్ మెంబర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, డీఎల్ఎస్ఏ, స్టాఫ్, పీఎల్ఏ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

- గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్



నవతెలంగాణ-మనోహరాబాద్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఎవరు ఆపలేరని వెంటనే ప్రభుత్వం దిగివచ్చి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం నేడు నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెలుతున్న సమయంలో చలో హైమదరాబాద్ కార్యక్రమాన్ని భగ్నం చేయాలనే లక్ష్యంతో సీఐటీయూ నాయకులను మనోహరాబాద్ పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్‌ను తెల్లవారుఝామున అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

ఆకలి పోరాటాలు చేస్తే అరెస్ట్ చేస్తారా...?



నవ తెలంగాణ- టేక్మాల్

ఆకలి వేస్తే కడుపు నింపమని పోరాటాలు చేసే ఆశ వర్కర్లను అరెస్టు చేయడం అన్యాయమని జేఏసీ చైర్మన్ భక్తుల వీరన్న అన్నారు. మంగళవారం టేక్మాల్ పోలీస్ స్టేషన్‌ల ఆశా వర్కర్లను అరెస్టు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపట్టిన ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సీఐటీయూ ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్లను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఆశా వర్కర్లకు సంఘీబావం తెలిపిన టేక్మాల్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు భక్తుల వీరప్ప మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించకుండా అక్రమ అరెస్టు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, మండల బీఆర్ఎస్ నాయకులు, నాయికోటీ భాస్కర్, మహేందర్, సంజీవులు, సుధాకర్, గోవిందా చారి, బాలకృష్ణ, పాటు పలువు కార్మికులు నాయకులు పాల్గొన్నార

సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం సబ్ స్టేషన్ ఏర్పాటు కొరకు కన్స్ట్రక్షన్ ఏఈ నారాయణ లైన్ ఎస్టిమేషన్ కొరకు సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా చల్మెడ గ్రామానికి సబ్ స్టేషన్ మంజూరైనందున కన్స్ట్రక్షన్ కోసం ఎస్టిమేషన్ వేయడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఏఈ గణేష్, లైన్మెన్ బాలయ్య, తాజా మాజీసర్పంచ్ నరసింహారెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, తిరుమల స్వామి దేవాలయం కమిటీ మెంబెర్ బాజ రమేష్, కాంట్రాక్టర్ స్వామిగౌడ్, పల్లె బుచ్చయ్య, కాకి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు, బెదిరింపులతో ఉద్యమాలను ఆపలేరు

- అసెంబ్లీ సమావేశాలలో కార్మిక సమస్యలపై చర్చించాలి
- సీఐటీయూ జిల్లా కమిటీ



నవతెలంగాణ-మెదక్ టౌన్

అక్రమ అరెస్టులు, బెదిరింపులతో కార్మికుల ఉద్యమాలను ఆపలేరని సీఐటీయూ జిల్లా కమిటీ తెలిపారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఈ మల్లేశం, జిల్లా కార్యదర్శి బసవరాజు, సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మలను అర్ధరాత్రి సీఐటీయూ నాయకత్వం ఆశ కార్మికులను, గ్రామ పంచాయతీ నాయకత్వం, కార్మికులను హైదారాబాద్ వెళ్లకుండా అరెస్టులు చేయడాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు 30వ తేదీన హైదరాబాదులో ఆశా కార్మికులు, గ్రామ పంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మంగళవారం నిర్వహించిన ఆశా కార్మికుల, గ్రామ పంచాయతీ కార్మికుల, ఛలో హైదరాబాద్ ధర్నాలకు వెళ్లకుండా రాత్రి 10:30 తర్వాత సీఐటీయూ నాయకత్వాన్ని ఆశ కార్మికులను, గ్రామపంచాయతీ కార్మికులను అక్రమంగా అరెస్టులు చేసి రాత్రి పూట స్టేషన్లలో ఉంచడానికి ప్రభుత్వ పిరికి చేష్టలను తెలియజేస్తుందాన్నారు. ఆశా కార్మికులు గత 22 ఏళ్లుగా గ్రామాలలో ప్రజలకు అందుబాటులో ఉండి అనేక ఆరోగ్య సమస్యల పై గర్భిణీ, బాలింతల, చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలను గుర్తించి వారికి సేవలు అందిస్తూ టీబీ, షుగరు, బీపీ అనేక రోగాలకు సూచనలు టాబ్లెట్లు ఇస్తూ తమ సేవలను అందిస్తున్న ఆశా కార్యకర్తలకు ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ఫిక్స్ వేతనం చెల్లించకుండా పారితోషకాలు ప్రోత్సాహకాల పేరుతో నిరంతరంగా శ్రమ దోపిడీ చేస్తుందని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమాల్లో ఆశ కార్మికులు కీలక పాత్ర పోషిస్తారని, ప్రభుత్వ సర్వే ఇతర పనులు నిర్వహిస్తారని అన్నారు. ఆశా కార్మికులకు గతంలో ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వము మేము అధికారంలోకి వస్తే ఆశా కార్మికులకు ఫిక్స్ వేతనం అందిస్తామని, ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చిందని, ఇప్పటి వరకు అమలు కాకుండా బడ్జెట్ సమావేశాల్లో కూడా చర్చించకుండా ఆశా కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు పూర్వం నుంచి గ్రామాలలో పారిశుద్ధ పనులు నిర్వహించడంతో పాటు మంచి నీరును అందించడం, వీధి లైట్లను వేయడం వంటి అనేక సేవలు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం నిర్వహించే పల్లె ప్రగతి పారిశుద్ధ ఇతర అనేక పేర్లతో గ్రామాలలో నిర్వహించే దాంట్లో గ్రామ పంచాయతీ కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎనిమిది, తొమ్మిది నెలల వేతనాలు బకాయిలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. వారు చేస్తున్న పనికి కనీస వేతనం అమలు చేయాలని, ప్రతి నెల జీతాలు చెల్లించాలని, జీవో నంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే రూ.16,600 లు ప్రభుత్వం వారికి చెల్లించాలని, మల్టీ పర్పస్ పని రద్దు చేయాలని, ఎన్నికల సమయంలో కార్మికులకు మేము అధికారంలోకి వస్తే కనీస వేతనం అమలు చేస్తామని చెప్పిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడానికి హైదరాబాదు వస్తున్న వారిని ప్రభుత్వం అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల్లో ఆశా కార్మికులు, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే చర్చించి పరిష్కరించాలన్నారు. ఆశా కార్మికుల గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరిస్తే కార్మికులు హైదరాబాదు రావలసిన అవసరం ఉండదు అన్నారు. కార్మికులు తమ డిమాండ్ల పరిష్కారాన్ని అడగడం కోసం హైదరాబాదుకు తరలివస్తే ప్రభుత్వం ఎందుకు భయపడుతుందని ప్రశ్నించారు. ప్రభుత్వానికి పోరాటాలు కొత్త కావచ్చు కానీ, కార్మికులకు పోరాటాలు, అరెస్టులు బెదిరింపులు కొత్త కావని, బెదిరిస్తే అరెస్టులు చేస్తే భయపడేది లేదని ప్రభుత్వానికి తెలియజేశారు. ఇప్పటికైనా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లేకపోతే భవిష్యత్తులో పోరాటాలు ఉధృతంగా ఉంటాయని హెచ్చరించారు.

అర్హులందరూ రైతుబీమా దరఖాస్తు చేసుకోవాలి

- పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలి





నవతెలంగాణ - నార్సింగి

రైతులకు రుణ మాఫీ హామి పై అమలులో భాగంగా రెండో విడత రుణ మాఫీ ప్రభుత్వం మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారినులు విజృంభణ, దివ్యల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రత్యేక తెరను ఏర్పాటు చేసి రైతులు కాంగ్రెస్ నాయకులతో పాటు కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా విజృంభణ మాట్లాడుతూ తొలి విడత రుణ మాఫీలో భాగంగా మండలానికి చెందిన 1183 రైతులకు లక్ష లోపు రుణ మాఫీ జరిగిందన్నారు. రెండో విడతగా లక్షన్నర లోపు రుణ మాఫీ చేశారుని, ఇందులో భాగంగా నార్సింగికి చెందిన 121 రైతులకు, భీమ్ రావు పల్లి 8, నర్సంపల్లి 107, వల్లూరు 37, శంకాపూర్ 95, శేరిపల్లి 56, జప్తి శివునూర్‌కు చెందిన 63 మంది రైతులకు, మండల వ్యాప్తంగా మొత్తం 487 రైతులు లబ్ది పొందారని వివరించారు. కొంత మంది రైతులకు తొలి విడత, రెండో విడత లో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టా పుస్తకం, బ్యాంకు ఖాతాలలో పేర్లలో తేడాలు ఉండడం వల్ల రుణ మాఫీ జరగలేదని తెలిపారు. అలాంటి వారు తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, తాము వాటిని పరిశీలించి కలెక్టర్ కార్యాలయానికి పంపుతామని, ఇప్పటి వరకు దాదాపు 130 దరఖాస్తులు అందాయని, ఈ సమస్య ఉన్న మిగతా వారు కూడా కార్యాలయానికి వచ్చి ఆధార్ కార్డు, పట్టా పుస్తకం, బ్యాంకు పాస్ బుక్ జిరాక్స్ కాపీలతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. రుణ మాఫీకి కటాఫ్ తేదీ 9 డిసెంబర్ 2023 అని, ఈ విషయాన్ని రైతులు గమనించాలని అన్నారు. రైతు భీమాకు సంవత్సరానికి ఒకసారి మాత్రమే అవకాశం ఉంటుందని, ఈ ఏడు ఆగస్టు 5 దానికి చివరి తేదీ అని, రైతు భీమా కొరకు 18-59 వయస్సు వారు, జూన్ 28 వరకు పట్టా పాస్ పుస్తకం పొందిన వారు అర్హులని తెలిపారు. రైతు భీమాకు సంబంధించి అర్హుల జాబితాలను సంబంధిత గ్రామాల కార్యాలయాలకు పంపామని, అందులో పేర్లు ఉన్న వారు రైతు వేదికలోని వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, తద్వారా 5 లక్షల వరకు భీమా లబ్ధి పొందవచ్చని సూచించారు. పంట నమోదు ప్రక్రియ కూడా చేపడుతున్నామని, క్షేత్ర స్థాయిలో పరిశీలన కోసం వెళ్ళినప్పుడు వరి నార్లను చూసి అవి సన్న, దొడ్డు వడ్లు అన్న విషయం ఏర్పడడం లేదని, ఈ విషయంలో రైతులు సహకరించాలని అన్నారు. ఐదు వందలు సన్న వడ్ల పై బోనస్ ఇవ్వనుండడం వల్ల దొడ్డు వడ్లను సైతం సన్న వడ్లుగా నమోదు చేయించుకున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, బోనస్ సన్న వడ్లు కాంటా చేసిన అనంతరం మాత్రమే లభిస్తుందని, అందువల్ల రైతులు పంట నమోదులో వేసిన వడ్ల రకాన్ని మాత్రమే నమోదు చేయించాలని కోరారు. రైతు భరోసా పై తమకు ఎలాంటి సమాచారం, ఆదేశాలు లేవని, రైతు భరోసా ప్రక్రియ ప్రభుత్వం వద్ద పరిశీలనలో ఉందన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా కార్యాలయం లో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికరిణులు విజృంభణ, దివ్యతో పాటు మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవులు, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బాలరాజు గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు రాజేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, మాజీ ఉప సర్పంచ్ రుక్మొద్దిన్, చందూ యాదవ్ రైతులు పాల్గొన్నారు.

మండలంలోని రైతు వేదికలో రైతు నేస్తం



నవతెలంగాణ-మనోహరాబాద్

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చి హామీ ప్రకారం రైతులుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ హామీలో బాగంగా మొదటి విడతలో లక్షలోపు రైతు రుణమాఫీ చేయగా రెండవ విడతలో లక్షన్నర రైతు రుణమాఫీని మంగళవారం ప్రకటించారు. దాంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మనోహరాబాద్ రైతు వేదికలో ఏర్పాటు రైతు నేస్త కార్యక్రమానికి మండలంలోని రైతులు అధిక సంఖ్యలో హజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సచిన్, నరెందర్‌గౌడ్‌తో పాటు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలోని ఇసుక వేలం

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవ తెలంగాణ-మద్దూరు



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉన్న ఇసుక వేలం ఎప్పుడో అని నవతెలంగాణ పత్రికలో రాసిన కథనానికి స్పందించిన రెవెన్యూ అధికారులు. ఎట్టకేలకు మంగళవారం ఇసుకవేలాన్ని వేశారు. ఈ సందర్భంగా రికార్డ్ అసిస్టెంట్ వెంకటేష్, ఉదయం 11 గంటలకు ఇసుక వేలం ప్రారంభించగా ముగ్గురు ఇసుక వేలంలో పాల్గొన్నారు. వల్లంపట్ల గ్రామానికి చెందిన ఆలేటి రవి, 9వేలకు ఇసుకను వేలంపాటలో దక్కించుకున్నారు. వేలం పాటలో వచ్చిన ఆదాయాన్ని ఎస్టీవోలో జమ చేయనట్లు రికార్డ్ అసిస్టెంట్ వెంకటేష్ తెలిపారు.

జీపీ కార్మికుల సంక్షేమాన్ని గుర్తించాలి

- ఇందిర పార్క్ ధర్నాకు తరలిన జీపీ కార్మికులు

నవతెలంగాణ-బెజ్జంకి



గ్రామ పంచాయతీ కార్మికుల సంక్షేమాన్ని గుర్తించాలంటూ హైదరాబాద్‌లోని ఇందిర పార్క్ వద్ద తలపెట్టిన ధర్నాకు తరలినట్టు మండలంలోని అయా గ్రామాల గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం తెలిపారు. గ్రామ పంచాయతీ కార్మికుల క్రమబద్ధీకరణ, వేతనాల పెంపు, మల్టీ పర్పస్ విధానం రద్దు, పీఎఫ్, బీమా సౌకర్యాలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు గ్రామ పంచాయతీ కార్మికులు తెలిపారు.

సౌత్ సర్కిల్ విద్యుత్ ప్రయివేటీకరణను ఆపివేయాలి

- టీజీయూఈఈఈయూ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాలస్వామి

నవ తెలంగాణ - సిద్దిపేట

సౌత్ సర్కిల్ విద్యుత్ ప్రయివేటీకరణను ఆపివేయాలనీ తెలంగాణ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సౌత్ సర్కిల్ విద్యుత్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా నిరసనగా కరపత్రాలు సిద్దిపేటలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఉన్న విద్యుత్ సంస్థలన్నింటినీ కేంద్ర ప్రభుత్వం ప్రయివేట్ చేయడానికి ప్రయత్నించిందనీ, ఈ ప్రయివేటీకరణ విధానాలను ప్రతిఘటించాలని మనం పిలుపు నిచ్చామనీ, ఇప్పుడు మన రాష్ట్రంలోనే అధికారానికి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకేసి హైదరాబాద్ సౌత్ సర్కిల్ నీ అధాని గ్రూపుకి కట్టబెట్టడానికి సిద్ధపడుతుందనీ ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఒకటేనని తేటతెల్లమైందన్నారు. ఈ ప్రయివేటీకరణ విధానాలను మన ఉద్యోగులందరూ వ్యతిరేకించాలనీ, ఒక్క సౌత్ సర్కిలేకదా అని వదిలేస్తే రేపు రాష్ట్రంలో ఉన్న మొత్తం విద్యుత్ సంస్థలన్నీ ప్రయివేట్ పెట్టుబడిదారుల చేతుల్లోకి పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ ప్రమాదాన్ని మన సంస్థలోవున్న ఉద్యోగులు, ఇంజనీర్లు ఐక్యంగా తిప్పి కొట్టాలని కోరారు. ప్రభుత్వం సౌత్ సర్కిల్ పైన అనేక ఆరోపణలు చేస్తుందని, వాటిని మనం తిప్పి కొట్టాలని అన్నారు. అక్కడ రాజకీయ నాయకుల జోక్యం వల్లనే వివిధ సమస్యలు వస్తున్నాయని, వారి జోక్యం లేకుంటే ఆ సర్కిల్ కూడా మిగతా సర్కిల్‌ల్లా మాదిరిగా రెవెన్యూ వస్తుందన్నారు. మిగిలిన సర్కిల్స్ లో డ్యూటీలో ఉన్న ఉద్యోగులపై దాడులు చేస్తే నాన్ బెయిలబ్బుల్ సెక్షన్స్ పెట్టి కేసులు పెడుతున్నారనీ, ఆర్‌టీసీ, బ్యాంక్, జీహెచ్‌ఎంసీ ఉద్యోగులపై దాడులు జరిగిన సందర్భాలలో ఆ యాజమాన్యాలు కఠినమైన సెక్షన్స్ ద్వారా పోలీస్ కేసులు పెట్టి అరెస్టు చేస్తున్నారనీ, ఇక్కడ యాజమాన్యం ఎందుకు ఆ పనిచేయలేక పోతుందని ప్రశ్నించారు. ట్రాన్స్కో, జన్కో. ఈ ఆస్తులపై



ప్రభుత్వానికి ఎంత హక్కు ఉందో, ప్రజలకు అంతే హక్కు ఉందనీ, ప్రజల భాగస్వామ్యంతో నిర్మించబడ్డ సౌత్ సర్కిల్ని అధాని గ్రూప్‌కు ఎందుకు కట్టబెడుతున్నట్లు అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను మన సంస్థలో ఉన్న యూనియన్స్, అసోసియేషన్స్ తీవ్రంగా ఖండించాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో టీజీయూఈఈఈయూ (సీఐటీయూ) కంపెనీ అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సింగిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా నాయకులు కనకరాజు, సుధాకర్, శ్రీనివాస్, ప్రభాకర్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్ట్ 3న జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు

నవ తెలంగాణ - సిద్దిపేట



స్థానిక స్టేడియం మైదానంలో ఆగస్టు 3న ఉదయం 8 గంటలకు జిల్లా అథ్లెటిక్స్ ఎంపికలు ఉంటాయని జిల్లా అథ్లెటిక్స్ సంఘం అధ్యక్ష కార్యదర్శిలు గ్యాదరి పరమేశ్వర్, కర్రోళ్ళ వెంకట స్వామి గౌడ్ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ ఈ ఎంపికలు అండర్-12, 14, 16, 18, 20, ఓపెన్ విభాగంలో బాల బాలికలకు, స్త్రీ, పురుషులకు వేరువేరుగా ఉంటాయనీ తెలిపారు. జవలిన్ త్రో, 100, 400 మీటర్స్ పరుగు పోటీలు , అండర్ 23 విభాగంలో 3000 మీటర్స్, 5 కే.ఎం పరుగు, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్ త్రో అంశాలలో ఎంపికలు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గలవారు ఆగస్ట్ 2న సాయంత్రం ఐదు గంటల లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలనీ, పాల్గొన్న క్రీడాకారులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్, మొదటి మూడు స్థానాలు నిలిచిన వారికి పతాకాలు, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారనీ తెలిపారు. అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఆగస్టు 7న సరూర్ నగర్‌లో, 11, 12న మెదక్‌లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయబడుతుందనీ తెలిపారు. పూర్తి వివరాలకు నిషాంక్ గౌడ్ 8501977079, కృష్ణ కుమార్ 9704661898, 9704061543 నెంబర్‌లను సంప్రదించాలని కోరారు.

పది రోజులుగా కురుస్తున్న వర్షం

నవతెలంగాణ- గజ్వేల్



వర్షాకాలం ప్రారంభమై 45 రోజుల తర్వాత గజ్వేల్ ప్రాంతంలో పది రోజులుగా వర్షం అడపాదడపా కురుస్తుంది. 8 రోజులుగా ఎడతెరిపి కురిసిన మోస్తారు వర్షాలకు రైతులు పంటల సాగుచేసుకుంటున్నగా మంగళవారం మోస్తారు వర్షం కురిసింది అని చెప్పాలి. పత్తి, మొక్కజొన్న మొక్కలు బయటకు కొన్ని చోట్ల వస్తున్నాయి. మరి కొన్ని చోట్ల పత్తి, మొక్కజొన్న వేపుగా పెరుగుతూ కనిపిస్తుంది. కొంత చిరు వ్యాపారులకు ఇబ్బంది కలిగిన మెజార్టీ రైతులకు ఈ వర్షాలు మేలు జరుగుతుందని ప్రజలు అంటున్నారు.

పనిచేయని పట్టాదార్ పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు

నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాలుగు నెలల నుంచి పట్టాదార్ పాస్ బుక్ ప్రింటింగ్ సేవలు పనిచేయడం లేదని. బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్ మంగళవారం విలేకరులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పట్టా చేసుకున్న తర్వాత పట్టాదార్ పాస్ పుస్తకాలలో ప్రింటింగ్ చేయించుకుందాం అంటే నాలుగు నెలల నుంచి ప్రింటింగ్ సేవలు పనిచేయడం లేదని తెలిపారు. ప్రింటింగ్ సేవలు లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో పట్టాదారు పాసుబుక్ ప్రింటింగ్ సేవలను పునరుద్ధరించాలని కోరారు.

కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం

- జోడు శ్రీశైలం మృతి బాధాకరం
- మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

నవ తెలంగాణ -రాయపోల్



కార్యకర్తలకు వారి కుటుంబాలకు ఆపద కాలంలో బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ ఫారుఖ్ హుస్సేన్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన కార్యకర్త జోడు శ్రీశైలం గుండెపోటుతో మృతిచెందగా ఆయన మృతుదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుంచి క్రమశిక్షణ గల కార్యకర్తగా పనిచేస్తూ, మృతి చెందడం చాలా బాధాకరమని, ఆయనతో తనకు ఉన్న సత్సంబంధాలు మరువలేనివని గుర్తు చేసుకున్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటి నుంచి తమతోనే ఉన్నాడని గుర్తు చేశారు. అందరితో మంచి సంబంధాలు కొనసాగిస్తూ నమ్మిన సిద్ధాంతాలకు పాటుపడుతూ మంచి గుర్తింపు తెచ్చుకున్న జోడు శ్రీశైలం మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చుచూ, మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూర్, జనార్దన్ రెడ్డి, గాజులపల్లి స్వామి పాల్గొన్నారు.

ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఎపికైన సిద్దిపేట చిన్నారులు

నవతెలంగాణ-సిద్దిపేట



38వ షోటోకాన్ కరాటే నేషనల్ ఛాంపియన్ షిప్ టోర్నమెంట్ ఆగస్టు 4న నక్రేకల్‌లోని శ్రీనివాస కళ్యాణ మండపంలో జరుగుతుందని, సిద్దిపేట నుంచి క్రీడాకారులు ఎంపికైనట్లు సిద్దిపేట జిల్లా కరాటే జోనల్ చీఫ్ కోచ్ భాగ్యరాజ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో దాదపుగా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుంచి 1200 మంది కరాటే చిన్నారులు పాల్గొంటున్నారనీ తెలిపారు. సిద్దిపేట నుంచి 25 మంది కరాటే చిన్నారులు ఎంపిక అయ్యారని, కుమిత్తే, కటాస్, వెపన్స్ తదితర అంశాలపై ఎంపిక చేసి వారికి సహస్ర పాఠశాలలో నియమ నిబంధనలను వివరించినట్లు తెలిపారు. ఎంపికైన కరాటే చిన్నరులను సౌత్ ఇండియ చీఫ్ ఎక్సమినర్ రాపోల్ సుదర్శన్, జిల్లా చీఫ్ రాచకొండ ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కోచ్ అనన్య కిర్తన, ప్రవీణ్, తేజస్విన్ పాల్గొన్నారు.

రామకోటి రామరాజుకు ఘన సన్మానం.

నవతెలంగాణ- గజ్వేల్



గజ్వేల్‌లో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం అందుకున్న శుభ సందర్భంగా వారికి మంగళవారం వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు మాట్లాడుతూ రామనామమే ఊపిరిగా రామకోటి నామాన్ని లిఖింపజేస్తూ ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25 ఏళ్ల నుంచి రాముని సేవకే తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప రామభక్తుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు సిద్ది బిక్షపతి, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు మల్లేశం గౌడ్, దొంతుల సత్యనారాయణ, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ కొమురవెల్లి సంపత్, నాయకులు నంగునూరి విజయ్, చకిలం సంపత్, కైలాస ప్రశాంత్, ఉమేష్, సిద్దేశ్వర్, భూపతి తదితరులు పాల్గొన్నారు.

విజేతకు అభినందనలు

నవతెలంగాణ-సిద్దిపేట



రంగనాయక సాగర్ పై జరిగిన సిద్దిపేట ఆఫ్ మారథాన్ సెకండ్ ఎడిషన్‌లో ఐదు కిలోమీటర్ల విభాగంలో బి.ఇందు మొదటి స్థానం సాధించి, రూ.5 వేల క్యాష్ ప్రైజ్, మెడల్ సాధించినందుకు పాఠశాలల తరపున సన్మానించారనీ పాఠశాల హెచ్‌ఎం నీలకంటి మనోహర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల నుంచి చాలామంది విద్యార్థినులు పాల్గొని మెడల్స్ సాధించారని తెలిపారు. మెడల్స్ సాధించడానికి కృషి చేసిన ఫిజికల్ డైరెక్టర్లు పి.సుజాత, రాధిక, ఉపాధ్యాయ బృందంను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జిల్లాలోని రైతులకు రెండో విడత రుణమాఫీ

- రూ.279. కోట్ల 33 లక్షల 31వేల 968
- 27,955 రైతు కుటుంబాలకు
- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవ తెలంగాణ- సిద్దిపేట కలెక్టరేట్



జిల్లాలో రూ.0 నుంచి రూ.1 లక్ష 50 వేల లోపు రైతు కుటుంబాలకు ఈరోజు రైతు రుణమాఫీ అయినట్లు జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రూ.2 లక్షల లోపు రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రూ.0 నుంచి రూ.1 లక్ష 50 వేల వరకు పంట రుణాలు ఉన్న రైతు కుటుంబాలకు రుణమాఫీ చేశారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ సముదాయ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు వ్యవసాయ అధికారులు బ్యాంకర్లు , రైతులతో కలిసి జిల్లా కలెక్టర్ వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 0 నుంచి రూ.1 లక్ష 50 వేల వరకు ఋణం తీసుకున్న రైతు కుటుంబాలు పొందిన రైతు రుణమాఫీ చెక్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 279 కోట్ల 33 లక్షల 31వేల 968 రైతు రుణమాఫీని 27955 రైతు కుటుంబాలకు చేశామని, రూ. లక్ష లోపు ఋణ మాఫీ చేసినట్టే ఈ సారి కూడా రైతులకు బ్యాంకుల నుంచి ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ రుణమాఫీ నిధులను బ్యాంకుల నుంచి తీసుకోవచ్చని తెలిపారు. రుణమాఫీ ప్రక్రియ జరిగింది. ఇప్పటికే బ్యాంకర్లకు, వ్యవసాయ అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఏమైనా సమస్య వస్తే పరిష్కరించాడానికి వ్యవసాయ క్లస్టర్ స్థాయి నుంచి ఏఇఓ, మండల వ్యవసాయ అధికారులు, అసిస్టెంట్ డైరెక్టర్‌లు, జిల్లా వ్యవసాయ అధికారి అందుబాటులో ఉంటారని వారిని సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలని రైతులకు చూసించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మహేష్, ప్రభాకర్ జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు, వ్యవసాయ, సహకార శాఖల అధికారులు, మండపాక మండల పార్టీ అధ్యక్షులు లింగారావు మండల నాయకులు కనక రాములు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు మడుపు భూంరెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

- ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

నవతెలంగాణ-చేర్యాల



ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు భూమిగారి రాజేందర్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా దీక్షను జయప్రదం చేయాలని మంగళవారం మండల కేంద్రంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చేర్యాల పట్టణ అధ్యక్షులు చుంచు నర్సింగరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో వర్గీకరణ చేస్తామని మాదిగలకు పెద్దన్న పాత్ర వహిస్తానన్న ప్రధానమంత్రి మోడీ మాట తప్పారని విమర్శించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జంతర్ మంతర్ వద్ద ఆగస్టు 6న తలపెట్టిన వంగపల్లి మహాదీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూమిగారి దామోదర్, చుంచు తిరుపతి, పాకాల అనిల్, నాగేష్, భూమిగారి సంజీవులు, నర్సింహులు, నవీన్, కర్రోల రవితేజ, సంజయ్ పాల్గొన్నారు.

గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్



ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9న జరుగుతున్న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు భీమా సాహెబ్ ఒక ప్రకటనలో కోరారు. ఆదివాసి, గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి, ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు, విద్య, ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు కృషిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపు నిచ్చిందన్నారు. ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం భారత దేశంతో పాటు 90 దేశాలు ఐక్యరాజ్యసమితి తీర్మానం పై సంతకాలు చేశాయని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యత కలిగిన రోజును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమన్నారు. మన రాష్ట్ర ప్రభుత్వం అయినా రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసి, గిరిజన తెగలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని అన్నారు. తరతరాలుగా కాపాడుకుంటూ వస్తున్న ఉమ్మడి సామూహిక జీవన విధానం, సంస్కృతి, ఆచారాలు, ఆహారఅలవాట్లపై తీవ్రమైన దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసం రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు, చట్టాలను కాలరాస్తోందని ఆరోపించారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను కార్పొరేట్లకు పెట్టబెట్టేందుకు 2023లో నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని అన్నారు. దీనివలన కోట్లాదిమంది ఆదివాసి, గిరిజనులు బలవంతంగా అడవుల నుంచి గెంటివేయబడతారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న గిరిజన వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా గలమెత్తాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 9 ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని లేకపోతే ప్రత్యక్ష పోరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు.

ఢిల్లీలో చేపట్టే దీక్షలను జయప్రదం చేయండి

- మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ

నవతెలంగాణ-చేర్యాల



సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఢిల్లీలోని పార్లమెంట్ స్ట్రీట్‌లో ఆగస్టు 7, 8, 9 తేదీలలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో చేపట్టే చైతన్య దీక్షలను జయప్రదం చేయాలని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం దీక్షలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ జాతీయస్థాయిలో మాల, మహార్ అనుబంధ కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని, ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ రాజ్యాంగ వ్యతిరేకం, దళితుల విభజన ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. న్యాయస్థానాల్లో రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్ బిల్లులను అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్ల చట్టంతోపాటు రాజ్యాంగాన్ని అన్ని ప్రాంతీయ భాషల్లో నాన్-డీటెల్డ్‌గా విద్యార్థులకు అందించాలన్నారు. తదితర డిమాండ్ల సాధన కోసం దీక్షలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ దీక్షలకు జాతీయ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్, జాతీయ సామాజిక ఉద్యమ నేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాల సోదరీ, సోదరులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. కరపత్రాల ఆవిష్కరణలో జిల్లా ప్రచార కార్యదర్శి మేడిపల్లి నరసింహ, బుట్టి ఆగమల్లు,విశ్రాంత ఉపాధ్యాయుడు పుట్ట యాదయ్య, విశ్రాంత ఎమ్మార్వో శ్రీరాం మల్లయ్య, డివిజన్ అధ్యక్షులు చింతల విజయ్ కుమార్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్, చేర్యాల మండల కన్వీనర్ గుస్కు గోవర్ధన్, పుట్ట ఐలయ్య, బుట్టి శ్రీనివాస్, బడుగు అనిల్ , కాటం రాములు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన గ్రామ పంచాయతీ కార్మికులు

నవతెలంగాణ -నంగునూరు



గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నంగునూరు మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులు ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ ధర్నాకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకులు, నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు దేవులపల్లి రాజమౌళి మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు పూర్వం నుంచి గ్రామాలలో పారిశుధ్య పనులు నిర్వహించడంతోపాటు మంచినీరును అందించడం, వీధిలైట్లను వేయడం వంటి అనేక సేవలు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్మికులు అందిస్తున్నారన్నారు. ప్రభుత్వం నిర్వహించే పల్లె ప్రగతి, పారిశుద్ధ్య ఇతర అనేక పేర్లతో గ్రామాలలో నిర్వహించే దాంట్లో గ్రామ పంచాయతీ కార్మికులు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అటువంటిది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పెండింగ్ వేతనాలు, బకాయిలు చెల్లించకపోవడం అత్యంత దుర్మార్గం అన్నారు. కనీస వేతనం అమలు చేయాలని, ప్రతి నెల జీతాలు చెల్లించాలని, జీవో నంబర్ 60 ప్రకారం మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్నట్లుగానే రూ.16.6 వేలు ప్రభుత్వం వారికి చెల్లించాలని, మల్టీ పర్పస్ పని రద్దు చేయాలని, ఎన్నికల సమయంలో కార్మికులకు మేము అధికారంలోకి వస్తే కనీస వేతనం అమలు చేస్తామని చెప్పిన హామీలను అమలు చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వాన్ని కోరడానికి హైదరాబాదు వస్తున్న వారిని ప్రభుత్వం అరెస్టులు చేయడం దుర్మార్గం అన్నారు. మండల ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, బిల్లం బాలయ్య సానాదుల నర్సింలు, బాల్ నర్సవ్వ జీడి కంటి కనకవ్వ, కిషన్ తదితరులు తరలి వెళ్లారు.

రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ లక్ష్యం

- మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడిపల్లి భాస్కర్

నవతెలంగాణ -గజ్వేల్



రైతు ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మెన్ గాడి పల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ చేసిన నేపథ్యంలో గజ్వేల్ పట్టణంలో రైతు వేదిక వద్ద సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన రైతు రుణమాఫీ హామీ చేసి రైతుల రుణం తీర్చుకుంటున్నారని పేర్కొన్నారు. గత 60 ఏళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అధికారంలోకి వచ్చిన రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పనిచేస్తుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు సొంత ప్రయోజనాల కోసం పనిచేసినట్లు విమర్శించారు. గత ప్రభుత్వంలో రుణమాఫీ రైతులకు చేయాలంటే రూ.లక్ష ఐదేళ్లు చేశారని ఇది కూడా కొందరి రైతులకు దరిదాపులోకి రాలేదన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేస్తా అనే హామీ ఇచ్చి ఆగస్టు 30 తేదీలోపు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేస్తానని ప్రకటించి రెండో విడత రుణమాఫీ పూర్తి చేసినట్లు అన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేసి తీరుతుందన్నారు. ఆగస్టు నెలలో మిగతా గ్యారెంటీలు అమలు కసరత్తు చేస్తుందని పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం కేవలం విమర్శలకే దిగుతుందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో సైతం అనేకసార్లు పెన్షన్ దారులకు సకాలంలో వెయ్యలేక పోయినట్లు తెలిపారు. రానున్న కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు మరిన్ని శుభవార్తలు చెప్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మొనగారి రాజు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గాడి పల్లి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు సత్యనారాయణ, రమేష్ గౌడ్, మోహన్, జహీర్, కన్నయాదవ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

- ఇంచార్జి ఏపీఎం పంగ లింగం

నవతెలంగాణ -నంగునూరు




మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే లక్ష్యమని ఐకేపీ ఇంచార్జి ఏపీఎం పంగలింగం అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నంగునూరులోని మండల సమైఖ్య కార్యాలయంలో వెటర్నరీ డాక్టర్ రాంరెడ్డి, ప్రశాంత్ రెడ్డిలతో కలిసి మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా పాడి రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం తీసుకొని యూనిఫాంల స్టిచ్చింగ్, మహిళ క్యాంటిన్స్, డైరి యూనిట్స్, పెరటి కోళ్ల పెంపకం కార్యక్రమాలతో ఆర్థిక, అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పాల ఉత్పత్తులను పెంచేందుకు పాడి గేదెలు కొనుగోలుకు రుణాలు మంజూరు చేస్తారన్నారు. నంగునూరు మండలంలో 162 మంది లబ్ధిదారులను గుర్తించారన్నారు. గుర్తించిన లబ్ధిదారులకు 1 గేదేకు రూ. 93వేల చొప్పున స్త్రీ నిధి ద్వారా ఋణాలు ఇస్తారన్నారు. ఈ ఋణాలు 48 వాయిదాలలో చెల్లించాలన్నారు. లబ్ధిదారులు గేదెలను తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, సాయిలు, మండల సమైక్య పాలకవర్గం భాగ్యలక్ష్మీ, జ్యోతి, సిబ్బంది బాలరాజ్, ముజామిల్, వివిధ గ్రామాల మహిళ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి


- ఏటీ ఆంజనేయులు

నవతెలంగాణ -నంగునూరు



నంగునూరు మండలం పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ఉపాధ్యక్షులు ఏటి ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నంగునూరు మండలం పాలమాకుల గ్రామాన్ని మండలం చేయాలని గత 40 ఏళ్ల నుంచి గ్రామ ప్రజలు పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఏ పాలకులు కూడా కనువిప్పుగా మారడం లేదన్నారు. గత ప్రభుత్వం పాలమాకుల గ్రామం పట్ల వివక్ష చూపుతో రాష్ట్రంలో ఎన్నో గ్రామాలను మండలంగా ప్రకటించారని చెప్పారు. కానీ పాలమాకుల గ్రామాన్ని గత ప్రభుత్వం మాత్రం మండలం చేయలేకపోయారన్నారు. మాజీ మంత్రి హరీష్‌రావుకు పాలమాకుల ప్రజల పట్ల వివక్షత చూపించాడని ఆరోపించారు. గ్రామ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినటువంటి కాంగ్రెస్ పార్టీకి పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించడం పెద్ద కష్టమైన పనేమీ కాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరిచి పాలమాకుల గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరారు. లేని పక్షంలో పాలమాకుల గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాలను కలుపుకొని పాలమాకుల కేంద్రంగా మండలం సాధించేవరకు నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నూనె కుమారస్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-తొగుట:

బాలరాజు అకస్మాతగా మరణించడం ఆ కుటుంబానికి తీరనిలోటుని మాజీ సర్పంచ్ పాత్కుల లిలాదేవి వెంకటేశం అన్నారు. మంగళవారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో కేసు బాలరాజు అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందాడు. బాల రాజు చిన్న వయసులో మరణించడం చాలా బాధాకరం, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాలిసిన ఆయన అకస్మాతగా మరణించడం ఆ కుటుంబానికి తీరనిలోటు అన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి 3 వేల ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంద న్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపా ధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, గ్రామ పార్టీ అధ్య క్షులు మిద్దె సంతోష్, సీనియర్ నాయకులు పోత రాజు రవి, రాములు, కనేశ్, కరుణాకర్, ఎన్ఎస్యూఐ మండల అధ్యక్షులు బెజ్జనబోయిన ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 31 జులై 2024 | www.navatelangana.com

పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట
మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నామన్నారు. పోలీస్ స్టేషన్‌లో అన్ని వసతుల సౌకర్యాలు కలిగి ఉన్నాయని ప్రజల సమస్యలపై అనునిత్యం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట సీఐ వెంకటరాజ గౌడ్, స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్సీ



నవతెలంగాణ- నిజాంపేట
మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో మంగళవారం ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఎక్కలదేవి రాజయ్యకు రూ.60వేలు, కోరబోయిన లక్ష్మి కి రూ.42 వేలు, బాజ యాదగిరికి రూ. 18 వేలు చెక్కులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, తాజా మాజీ ఉప సర్పంచ్ తుమ్మల రమేష్, తిరుమల స్వామి దేవస్థానం కమిటీ మెంబర్ బాజా రమేష్, జంగి మహిపాల్, లబ్ధిదారులు ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తదితరులు పాల్గొన్నారు.

కట్కూరులో పౌర హక్కుల దినోత్సవం



నవతెలంగాణ-అక్కన్నపేట
మండలంలోని కట్కూరులో ఎస్ఐ విజయ్ భాస్కర్ ఆధ్వర్యంలో మంగళ వారం పౌర హక్కుల దినో త్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. చట్టం ముందు అందరూ సమానులే అన్నారు. ఒకరిని ఎక్కువ, ఒకరిని తక్కువ చేసి ఎప్పుడు మాట్లాడవద్దని సూచించారు. ఎవరిని కూడా కులం పేరుతో దూషించవద్దన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల గురించి వివరించారు. అనంతరం రెవేన్యూ ఇన్‌స్పెక్టర్ జాహిద్ మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం మనిషి స్వేచ్ఛగా జీవించవచ్చన్నారు. చిన్నచిన్న తగాదాలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. గ్రామల్లో ప్రజలంతా కలిసికట్టుగా ఉండి, అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. రెవిన్యూ చట్టాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ చిరంజీవి, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



నవతెలంగాణ-తొగుట
మండలానికి బదిలీపై వచ్చిన ఎస్ఐని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి, మండల నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు ప్రశాంత్, లింగం, రాజకుమార్, సాగర్, రాజు, కర్ణాకర్, రాజు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

దశాబ్దాలకు పైగా ఎస్జీటీలకు అన్యాయం



నవతెలంగాణ- గజ్వేల్
గత 26 ఏండ్ల నుంచి ఎస్‌జిటిలకు అన్యాయం జరుగుతున్నదని ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఎస్‌జిటి లాగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడికి ఇప్పటివరకు ఎలాంటి ప్రమోషన్ లేదని వాపోయారు. పిఎస్ హెచ్‌ఎం పోస్టులో బీడీ హరత కలిగిన ఉపాధ్యాయులకు హెచ్‌ఎం ప్రమోషన్ ఇప్పిస్తానని.. ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. హైస్కూల్లో 50 మంది పిల్లలు ఉన్నా.. ప్రతి సబ్జెక్టుకొక టీచర్, పీఈటి, ఒక రికార్డ్ అసిస్టెంట్ సౌకర్యాలు ఉండాలన్నారు. కానీ పాఠశాలలో అలాంటి సౌకర్యాలు లేవన్నారు. ఎస్‌జిటిలకు ఎమ్మెల్సీ ఓటు హక్కు లేని కారణంగా తమను పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. వెంటనే ప్రభుత్వం స్పందించి ఎస్జీటీల సమస్యలను పరిశీలించి న్యాయం చేయాలన్నారు.

ఎయిర్ కూలర్ కొనుగోళ్లపై విచారణ చేపట్టాలి



నవతెలంగాణ-కొముురవెల్లి
కొమురవెల్లి మల్లన్న ఆలయానికి ఆలయ అధికారులు అధిక ధరలు వెచ్చించి ఎయిర్ కూలర్లు కొనుగోలు చేశారని దీనిపై విచారణ చేపట్టాలని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఉప్పల వంశీకృష్ణ, సనాది కర్ణాకర్, పబ్బోజు రాజు ఏఈఓ బుద్ధి శ్రీనివాస్‌కు మంగళవారం వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లన్న దేవస్థానానికి మే 3 తేదీన ఆలయ అధికారులు 4 గోద్రెజ్ కంపెనీకి చెందిన ఎయిర్ కూలర్లు కొనుగోలు చేశారని వాటి ధర బహిరంగ మార్కెట్లో ఒక్కో దానికి రూ.9,800 ఉండగా రూ. 12,800 వెచ్చించి కొనుగోలు చేశారని, ఒక్కో కూలర్ పై రూ.3000 అధికంగా చెల్లించి ఆలయ నిధులు రూ.12,000 కాజేశారని ఆరోపించారు. ఈ కొనుగోళ్లపై సమగ్ర విచారణ చేపట్టి అలయ నిధులు కాజేసిన వారిపై చట్టపరమైన చర్యలు కోవాలని డిమాండ్ చేశారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-రాయపోల్
ఇంటి నిర్మాణం కోసం, జీవనోపాధికి ఆటో కొనుగోలు చేయడానికి అప్పులు చేసి.. వాటిని తీర్చలేక మనస్థాపంతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన రాయపోల్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన పంగ స్వామి (35) వ్యవసాయం కూలీ చేసుకుంటూ ఖాళీ సమయంలో ఆటో నడుపుతుండేవాడు. సొంత ఇల్లు లేకపోవడంతో ఐదేండ్ల క్రితం బంధువుల వద్ద అప్పులు చేసి ఇల్లు నిర్మాణం చేపట్టాడు. అలాగే ఏడాది క్రితం అప్పు చేసి ఒక ప్యాసింజర్ ఆటోను కొనుగోలు చేశారు. దాంతో అప్పులు మరింత ఎక్కువయ్యాయి. ఈ క్రమంలో అప్పుల ఒత్తిడి తట్టుకోలేక ఆదివారం పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబందు ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-నర్సాపూర్
లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ బందు ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు 68వ జన్మదినం పురస్కరించుకొని మంగళవారం నర్సాపూర్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహబందు ఆధ్వర్యంలో నర్సాపూర్ బస్టాండ్‌లో 210 మంది ప్రయాణికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ జైపాల్, సెక్రెటరీ లయన్ శ్రీకాంత్, కోశాధికారి లయన్ మాణిక్యం గౌడ్, సభ్యులు వైకుంఠం, అశోక్, రాములు, చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణ పరిషత్‌కు వందకోట్లు కేటాయించాలి

- శ్రీనివాస్ శర్మ



నవతెలంగాణ-నార్సింగి
బ్రాహ్మణ పరిషత్‌కు వంద కోట్లు కేటాయించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవ సంఘ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూల్యాకుల శ్రీనివాస్ శర్మ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 సం. ఆర్థిక బడ్జెట్లో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు యాభై కోట్లు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం బ్రాహ్మణ సంక్షేమం కోసం వంద కోట్లు కేటాయించగా కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం యాభై కోట్లు కేటాయించడం విస్మయ పరిచిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి కేటాయింపులకు వంద కోట్లకు పెంచాలని ఈ సందర్భంగా శ్రీనివాస్ శర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్
మండలంలోని అక్కారం గ్రామానికి చెందిన పంజా నర్సయ్యకు రూ.45 వేల చెక్కును మాజీ ఎంపీటీసీ యాదగిరి మంగళవారం అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి కృషితో పేదలకు చెక్కులు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నీలారెడ్డి, వీరేశం, ప్రసాద్, శివరాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమే

- డీఎఫ్ఓ రవిప్రసాద్



నవతెలంగాణ-నర్సాపూర్: ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని డీఎఫ్ఓ రవిప్రసాద్ ఉన్నారు. నర్సాపూర్ ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో సెక్షన్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న రాములు పదవి విరమణ పొందిన రాములుకు నర్సాపూర్ పట్టణంలోని యాదవ సంఘం భవనంలో మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎఫ్ఓ హాజరై పదవి విరమణ పొందుతున్న రాములు దంపతులను శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా డీఎఫ్ఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఉద్యోగరీత్యా చేసిన మంచి సేవలు ఎల్లప్పుడు గుర్తుండి పోతాయని అన్నారు. సెక్షన్ ఆఫీసర్ రాములు ఉద్యోగరీత్యా మంచి సేవలు అందించారని అన్నారు. అనంతరం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు, సిబ్బంది రాములను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్‌వో అంబర్ సింగ్, సెక్షన్ ఆఫీసర్ బాలేష్ గౌడ్, సిబ్బంది రాకేష్ తదితరులు ఉన్నారు.

దాతల సహకారంతో విద్యార్థులకు భోజనం ఏర్పాటు



నవతెలంగాణ-నిజాంపేట
నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మంగళవారం దాతలు చల్మేటి నరేందర్, గందే లింగమూర్తిల ఆధ్వర్యంలో విద్యార్థులకు సహబంతి భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మండల జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో విద్యార్థులకు సహబంతి భోజనం ఏర్పాటు చేశారని, విద్యా వ్యవస్థ బాగుపడాలంటే దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు. విద్యార్థులకు సహబంతి భోజనాన్ని అందించిన నరేందర్ లింగమూర్తిలను పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు జ్ఞానమాల, ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్, అలీ, రమేష్, స్కూల్ చైర్మెన్ కీర్తన, శంకర్ గౌడ్, జీపీ స్వామి, భరత్, తిరుపతి రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో మహాపూజలు



నవతెలంగాణ-నర్సాపూర్: మండల కేంద్రంలోని శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి ప్రీతిపాత్రమైన మంగళవారం రోజూ అమ్మవారికి మహాపూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు బిందు సంతోష్ కుమార్ చేతులమీదుగా బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి, అమ్మవారికి రుద్రయామల బగలా అష్టోత్తర నామర్చనలతో హరిద్రార్చన నిర్వహించి అమ్మవారికి అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించారు. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరై, అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

ఉపాధ్యాయ ప్రమోషన్‌లో అన్యాయం?



నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్
ఉపాధ్యాయ ప్రమోషన్‌లో ఎరుకల కులానికి చెందిన కిషన్ అనే ఉపాధ్యాయుడికి అన్యాయం జరిగిందని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర యువజన కార్యదర్శి, బీఆర్ఎస్ నాయకులు కెమ్మసారం శ్రావణ్ ఆరోపించారు. సిద్దిపేట అర్బన్ ప్రెస్‌క్లబ్ వద్ద మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొండపాక మండలం దుద్దెడ మధుర షలాంపు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడుగా కిషన్ విధులు నిర్వహిస్తున్నాడన్నారు. ఇతర కులానికి చెందిన ఓ ఉపాధ్యాయుడు ఎస్టీ అని నకిలీ సర్టిఫికెట్ చూపించి ప్రమోషన్ పొందాడని ఆరోపించారు. ఈ విషయమై ప్రభుత్వ ఉన్నత అధికారులకు వివరించామని.. అధికారులు స్పందించి విచారణ చేపట్టి నిజమైన ఉపాధ్యాయునికి న్యాయం చేయాలని కోరారు. నకిలీ పత్రాలు సృష్టించే వారిపై ప్రభుత్వం దృష్టిసారించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఉపాధ్యాయ ప్రమోషన్‌లో అన్యాయం జరిగిందంటూ సదరు ఉపాధ్యాయుడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కూడా నిర్వహించాడు. ఈ విషయమై విద్యాధికారి దృష్టికి పలుమార్లు తీసుకుపోయినా ఫలితం లేకపోవడంతో ఒంటరిగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట కూర్చుని నిరసన తెలిపాడు. విషయం తెలుసుకున్న ఎస్సీ, ఎస్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు సురేష్ కుమార్ ఆయనకు మద్దతు తెలిపారు ఉన్నత అధికారులు విచారణ చేపట్టి ఉపాధ్యాయుడు కిషన్‌కు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కొండపోచమ్మ సాగర్ నుంచి నీటిని వెంటనే విడుదల చేయాలి



నవతెలంగాణ-వర్గల్
కొండపోచమ్మ సాగర్ నుంచి వెంటనే నీటిని విడుదల చేయాలని మాజీ ఎఫ్డిసి చైర్మెన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి రైతులతో కలసి మంగళవారం నిరసన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టిందన్నారు. ఉత్తర తెలంగాణ రైతాంగంపై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కక్ష సాధింపు చర్యలను చేపడుతున్నదని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పుష్కలంగా నీళ్లు ఉన్నప్పటికీ ఒక్క నీటి బొట్టును కూడా లిఫ్ట్ చేయకుండా రైతులకు సాగునీరు అందించడం లేదన్నారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్ నీటిని నింపి మండుటెండల్లో సైతం రెండు పంటలకు సాగునీరు అందించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలతో మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టులు ఎడారిగా మారే అవకాశాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ విధానాల వలన కక్షపూరిత చర్యల వలన మల్లన్న సాగర్ రైతాంగం కొండపోచమ్మ సాగర్ రైతాంగం మొగులుకు ముఖం పెట్టి వర్షం గురించి ఎదురుచూడాల్సిన దుస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చి పెట్టిందని మండిపడ్డారు. కాలువలలోకి నీటిని విడుదల చేయకపోతే గజ్వేల్ నియోజకవర్గంలోని నాయకులు పార్టీలకు అతీతంగా రాజీవ్ రహదారుల దిగ్బంధ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఉద్యాన విశ్వవిద్యాలయం, ఎన్ఏఆర్ఈడీసీఓ మధ్య అవగాహనా ఒప్పందం



నవతెలంగాణ-ములుగు
శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ స్టేట్ హార్టికల్చరల్ యూనివర్శిటీ మరియు నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(ఎన్ఏఆర్ఈడీసీఓ) మధ్య మంగళవారం రోజున యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులో అవగాహన ఒప్పందంపై గౌరవ వైస్ ఛాన్సలర్ సమక్షంలో సంతకాలు జరిగాయి. ఉద్యాన విశ్వవిద్యాలయం నుంచి డా.బి.నీరజా ప్రభాకర్ అండ్ యూనివర్సిటీ అధికారులు, ఎన్ఏఆర్ఈడీసీఓ తెలంగాణ నుంచి విజయ సాయి మేక, అధ్యక్షులు, బోగ ప్రభాకర్, కె.శ్రీధర్ రెడ్డి, డి. కాశీ ప్రసాద్ ఎంఓయూ సంతకంలో పాల్గొన్నారు. ఎన్ఏఆర్ఈడీసీఓ వెంచర్స్/లేఅవుట్ నిర్వహణ కోసం నైపుణ్యం కలిగిన విద్యార్థులను అందించడం, ఎన్ఏఆర్ఈడీసీఓ సభ్యులకు ప్రకృతి దృశ్యం, కూరగాయల తోటలు, ఇండోర్ మొక్కలు మరియు పూల పెంపకం అంశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం, ట్రీ ట్రాన్స్ లోకేషన్ మరియు మినీ అర్బన్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడం ప్రధాన ఎజెండాగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.నీరజ ప్రభాకర్ చెప్పారు. ఈ. సమావేశంలో రిజిస్ట్రార్ డా.ఎ.భగవాన్, పరిశోధన సంచాలకులు డా. ఎ.కిరణ్ కుమార్, హార్టికల్చర్ డీన్ డా.ఎం.రాజశేఖర్, డీఎస్.ఎ. డా.డి.విజయ మరియు సి.ఓ.ఇ డా.ఎన్.సీనివాసన్ పాల్గొన్నారు.

వేగ నియంత్రణతో ప్రమాదాలను నివారించవచ్చు



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్
రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు చౌరస్తాల వద్ద జాగ్రత్త వహిస్తూ వేగ నియంత్రణ చేస్తే ప్రమాదాలను నివారించవచ్చని హుస్నాబాద్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కొండల్‌రావు అన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ డిపోలో మంగళవారం నిర్వహించిన ప్రమాద రహిత ముగింపు వారోత్సవాల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రయాణికులను వారి గమ్యస్థానానికి చేరవేసే అతి పెద్ద సంస్థ ఆర్టీసీ అని అన్నారు. ప్రజల్లో ఆర్టీసీ డ్రైవర్లకు మంచి స్థానం ఉందని, అలాంటి మంచి స్థానాన్ని కాపాడుకునేందుకు డ్రైవర్లు పనిచేయాలన్నారు. డ్రైవర్లు డ్యూటీకి బయలుదేరే ముందు బస్సు యొక్క కండిషన్, బ్రేక్స్, వైపర్‌లను చెక్ చేసుకో వాలని సూచించారు. అనంతరం ఆదర్శ డ్రైవర్లు కండక్టర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎం సీహెచ్ వెంకటేశ్వర్లు , డ్రైవర్లు కండక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్: మర్కుక్ తహసీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన ఆరిఫాను మర్కుక్ మండల బీఆర్ఎస్ బీసీసెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, మర్కుక్ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సన్మానించిశుభాకాంక్షలు తెలియజేశారు

సీఎం సహాయనిధితో రుణం తీర్చుకుంటున్న కేసీఆర్

- మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్
సీఎం సహాయనిధి పథకాన్ని ప్రవేశపెట్టి మాజీ సీఎం గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ పేదల రుణం తీర్చుకుంటున్నారని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అన్నారు. మంగళవారం సీఎం సహాయనిధి చెక్కులను పలువురికి అందించారు. గత వారం పది రోజులుగా సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో సీఎం సహాయ నిధి కింద గత ప్రభుత్వంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు దశల వారికి అందిస్తున్నామని తెలిపారు. పేదలకు ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు కొంతైనా ఆసరా కావాలని ఉద్దేశంతోనే గత ప్రభుత్వంలో కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. గత పదేళ్లుగా అనేకమంది పేదలకు సీఎం సహాయ నిధి ఎంతో దోహద పడ్డదని పేర్కొన్నారు. ముందు చూపుతోనే కేసీఆర్ ఈ పథకాన్ని తీసుకొచ్చి పేదల మన్నలు పొందినట్లు చెప్పారు. తన ద్వారా వెళ్ళిన దరఖాస్తుదారులకు సీఎం సహా నిధి చెక్కులను సీఎం సహా నిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. కొండపాక మండలం మంగోల్ గ్రామానికి చెందిన నరసింహులుకు సీఎం సహా నిధి చెక్కులను అందించినట్లు చెప్పారు.

చిన్నారులకు బ్యాంకులో ఖాతా



నవతెలంగాణ -నంగునూరు
చిన్నారుల భవిష్యత్తు కోసం యూనియన్ బ్యాంక్‌లో యూనియన్ ముస్కాన్ ఖాతా సౌకర్యం కల్పిస్తున్నట్టు యూనియన్ బ్యాంక్ నంగునూరు శాఖ మేనేజర్ కటికాల అనిల్, సహాయ మేనేజర్ టి. సాయిప్రతాప్ చెప్పారు. మండలంలోని మాగ్దుంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో నోటుపుస్తకాలు, పెన్నులు, జామెట్రీ బాక్స్‌లు మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 18 ఏళ్ల లోపు పిల్లలకు యూనియన్ ముస్కాన్ ఖాతా సౌకర్యం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ ఖాతా తీసుకున్న విద్యార్థుల తల్లిదండ్రుల లేదా సంరక్షకులకు ప్రమాదం జరిగినపుడు ఖాతా పై రూ 2 లక్షల, ఏటీఎం కార్డుపై రూ.2 క్షలు కలిపి మొత్తం నాలుగు లక్షల బీమా సదుపాయం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ ఖాతా పొందిన వారికి ఏటీఎం కార్డు, చెక్‌బుక్ సదుపాయం ఉంటుందన్నారు. ఈ ఖాతా కల్గిన వారికి భవిష్యత్తులో తీసుకునే ఎడ్యుకేషన్ లోన్‌లో 0.25శాతం రాయితీ లభిస్తుందన్నారు. చిన్నారుల పేరు మీద తెరిచిన మొదటి రికరింగ్ డిపాజిట్ పై టర్మ్ ఇన్సూరెన్స్ సదుపాయం ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించి సదుపాయం వినియోగించుకునేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుధాకర్, ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, సురేందర్ రెడ్డి, సత్తయ్య, సాయినాథ శర్మ, పర్శరాములు, గోవర్ధన్, రాజయ్య, రాజు, బ్యాంక్ సిబ్బంది భూపతి పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి



నవతెలంగాణ-నిజాంపేట
నిజాంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను మంగళవారం మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని. ఈ వర్షాకాలం వంటగది పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని దోమలు, ఈగలు ప్రభలే అవకాశం ఉన్నందున మధ్యాహ్న భోజనం పై ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు మంచి విద్యతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల, ఆర్ఐ గంగాధర్ గౌడ్, పాఠశాల చైర్మెన్ కీర్తన, ఉపాధ్యాయులు మహేందర్, రవీందర్, ఆలీ పాల్గొన్నారు.

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో తిథి భోజనం



నవతెలంగాణ-పాపన్నపేట
పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం తిథి బోజన్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాపన్నపేట ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్యక్రమంలో మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్ రావు స్వీట్లు దాతగా వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ చేతుల మీదుగా స్వీట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాత సాయినాథ్రవ్, పాఠశాల హెచ్‌ఎం మహేశ్వర్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆదేశానుసారం తిథి భోజనం అందించామని, మధ్యాహ్న భోజనంలో పోషకాహారం ఉండేలా తిథి భోజనం ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశం, నాగరాజు, అనిల్, అంజాగౌడ్, ప్రవీణ్, కృష్ణ కాంత్, కిషన్, మోహన్ రావు, నర్సింలు, రియాజ్, నింగప్ప,యాదయ్య పాల్గొన్నారు.

మైసమ్మకు ప్రత్యేక పూజలు


- ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-నార్సింగి
మల్కాజి గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు మండల కేంద్రంలోని గరిగెపొట్టి మైసమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, రైతు సోదరులకు సిరి సంపదలు కలగాలని కోరుకున్నానని అన్నారు. రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని అమ్మవారిని కోరుకున్నానని పేర్కొన్నారు. ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణ మాఫీ చేస్తున్నామని, నేడు లక్షన్నర లోపు రుణాలను మాఫీ చేశామని, ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణ మాఫీ చేసి తీరతామన్నారు. రైతులకు రుణ మాఫీ చేసినందుకు రైతుల, నాయకుల, రాష్ట్ర ప్రజానీకం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో హన్మంతరావుతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు కొండాపురం బాలరాజు గౌడ్, మాజీ టెలికాం బోర్డు సభ్యుడు అంచనూరి రాజేష్, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ రుక్మిద్దీన్, నాయకులు చందూ యాదవ్, ఆవుల గోపాల్ రెడ్డి, మోహన్ నాయక్, సందిగారి కృష్ణా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలను తొలగించాలని అధికారులకు వినతి

- నవతెలంగాణ కథనంతో స్పందించిన స్థానికులు



నవతెలంగాణ-బెజ్జంకి
'ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు' శీర్షికతో మంగళవారం రోజున నవతెలంగాణ దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గ్రామస్తులు స్పందించి.. అక్రమ నిర్మాణాలు తొలగించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. గూడెం గ్రామంలోని సర్వే నంబర్ 321లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాన్ని తొలగించి భూమి స్వాదీనం చేసుకోవాలని మండల కేంద్రంలోని తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో సీనియర్ అసిస్టెంట్ సుజాత, ఎంపీడీఓ ప్రవీన్‌లకు పలువురు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. నిర్మాణం పేరుతో అక్రమంగా నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేయాలని అధికారులకు విజ్ఞప్తి చేసినట్టు గ్రామస్తులు చెప్పారు.

ఒకేసారి రుణమాఫీ అంటే ఇదేనా?



నవతెలంగాణ-గజ్వేల్
అసెంబ్లీ ఎన్నికల ముందు అధికారంలోకి రాగానే ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేస్తానన్న సీఎం రేవంత్ రెడ్డి దశలవారీగా రుణమాఫీ చేయడం ఏమిటని బీఆర్ఎస్ నాయకులు కే.నర్సింగరావు ప్రశ్నించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. ఓట్ల కోసం ఒక మాట.. అధికారంలోకి వచ్చిన తర్వాత మరో మాట మాట్లాడడం మంచిది కాదన్నారు. ఒకేసారి రుణమాఫీ చేయకుండా మొదటి విడత, రెండో విడత అంటూ రుణమాఫీ చేసి సంబురాలు చేయడం విడ్డూరంగా ఉన్నదన్నారు. ఆగస్టు లోపల ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టి మహిళలకు బస్సు లేకుండా చేయడం ఏంటని ప్రశ్నించారు. రూ 500 లకు గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఎంత మందికి అందిందో ప్రభుత్వానికి తెలుసు అని ప్రశ్నించారు. కేసీఆర్ నాయకత్వంలో రైతులకు ఇచ్చిన హామీలను సకాలంలో నెరవేర్చినట్టు ఆయన గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి.. వెంటనే అన్ని పథకాలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కబ్జాల నుంచి చెరువు, కుంటలను రక్షించండి



నవతెలంగాణ-జిన్నారం

కబ్జాల నుంచి చెరువు, కుంటలను రక్షించాలని కోరుతూ జిన్నారం మండల నీటి పారుదల విభాగం సహాయ ఇంజనీర్ దిలీప్‌కు మంగళవారం ఒక వినతిపత్రం అందించినట్టు సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్ తెలిపారు. జిన్నారం మండల పరిధిలోని ఉట్ల గ్రామానికి చెందిన చెరువు, కాలువలు, కుంటలు కబ్జా కావడంతో మత్స్యకారులు, రైతులు పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన చెప్పారు. తక్షణమే రక్షణ చర్యలు చేపట్టకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ ఉట్ల సుంక రబోయిన మహేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పూజారి రాజు, వీరబోయిన సాయి కుమార్, బుషిగారి భిక్షపతి బృందం పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి ఘన సన్మానం



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని పిచరగడితాండాకు బదిలీపై వచ్చిన నూతన పంచాయతీ కార్యదర్శి అక్తర్‌ను కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో తాండా వాసులు పూలమాల, శాలువతో మంగళశారం ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీలో ఉన్న రెండు తాండాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. అలాగే తాండాలో నెలకొన్న పలు సమస్యలను సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం సెక్రటరీ మాట్లాడుతూ.. తాండలో ఉన్న సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాండ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఉప కులాలకు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

- సమితి జిల్లా ఉపాధ్యక్షులు శాఖమూరి యాదగిరి



నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ 57 ఉపకులాలకు కార్పొరేషన్ ఏర్పాటుచేసి, చైర్మన్ ను నియమించాలని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు శాఖమూరి యాదగిరి అన్నారు. మంగళవారం ఆయన నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం మాట్లాడారు ఎస్సీ ఉపకులాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఆర్డిఓ ద్వారా కాకుండా, తహశీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే విధంగా చూడాలని కోరారు.

అలీ అబ్బాస్ పీర్ల పండుగలో నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-గుమ్మడిదల

మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో నిర్వహించిన ఆలీ అబ్బాస్ పీర్ల జాతరలో కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు ఎం. నరేందర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కుల మతాలకు అతీతంగా మంబాపూర్ గ్రామ ప్రజలు ప్రతీయేడు పీర్ల పండుగను ఘనంగా నిర్వహిస్తారని ప్రశంసించారు. అల్లా కృపతో మండల ప్రజలు ఆనందంగా ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంబాపూర్ గ్రామ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు యాట దయానందు, లక్ష్మణ్, నాగరాజు, రాజు, మండల నాయకులు రామ గౌడ్, మేకల యాదగిరి, ఆకుల ఆంజనేయులు పాల్గొన్నారు.

1375 మందికి రెండో విడతలో రుణమాఫీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని 1375 మంది రైతులకు రెండో విడతలో రుణమాఫీ అయినట్టు ఏఓ లావణ్య తెలిపారు. రూ. 1.50 లక్ష లోపు రుణం ఉన్న రైతులకు రెండో విడతలో రుణ మాఫీ జరిగిందన్నారు. మండలంలోని ముంగి రైతు వేదికలో 39 గ్రామాల రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రుణమాఫీ పట్ల మంగళవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి ఆన్‌లైన్ లైవ్‌లో రైతులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ల ఏఈఓలు షరీఫ్, సనిత్ రెడ్డి, మమత, నికిత, మాధవి, నాయకులు రైతులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

కావేలి గ్రామంలో ఘనంగా బోనాలు



నవతెలంగాణ-కోహిర్

మండలంలోని కవేలి గ్రామంలో బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు హాజరైన ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మురహరి బద్దరాం, ఉపాధ్యక్షుడు రాజు యాదవ్, మాజీ అధ్యక్షుడు ఎల్కాచెను సాయి బాబాలను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. అంతకుముందు మండల పరిధిలోని కవెల్లి చౌరస్తా వద్ద చింతల్‌గట్టు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడ్గి నర్సింలు శాలువా పూలమాలతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నర్సింలు మాట్లాడుతూ.. పరిశ్రమల్లో పని చేసే కార్మికుల జీత బత్యాలపై కార్మికుల కుటుంబాలు సైతం ఆధారపడ్డాయని..కాబట్టి వారి సంక్షేమానికే కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు బి.విజయకుమార్, యూ.సాయి కుమార్, ఎం.విజయ్ కుమార్, బి.దుర్గదాస్, వి.జయంత్, జి. నర్సింలు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలక్ష్మి కుటుంబాన్ని పరామర్శించిన వెంకటయ్య



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం దాచారం గ్రామానికి చెందిన తుమ్మ లక్ష్మి ఇటీవల మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మెన్ బక్కి వెంకటయ్య.. మృతురాలి కుటుంబ సభ్యులను మంగళవారం పరామర్శించారు. లక్ష్మి మృతికి సంబంధించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోయిన నేపథ్యంలో.. కుంగిపోకుండా ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను

మర్కుక్ పాఠశాలలో పాము కలకలం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాగు పాము కలకలం సృష్టించింది. ఆది, సోమ రెండు రోజులు సెలవులు రావడంతో మంగళవారం పాఠశాల ప్రారంభం కాగా.. పాఠశాలలోని బుక్ స్టోర్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు బుక్స్ కోసం వెళ్లి చూస్తున్న సమయంలో నాగుపాము కనిపించింది. దాంతో వారు ఒక్కసారిగా ఉలిక్కి పడ్డారు. ఈ విషయాన్ని గ్రామ యువకులకు అందించగా.. వారు ఘటనా స్థలానికి వచ్చి నాగుపామును చంపడంతో ఉపాధ్యాయులు విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.

ఘనంగా సీతలా భవాని పండగ



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని పంతులు తండా, తారాచెందుతాండాల్లో శీతల భవాని వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తండావాసులు సీతలా భవాని పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రతీయేడు ఆషాడ మాసంలో తొలకరి విత్తనాలు వేసిన తర్వాత శీతల భవాని వేడుకలు నిర్వహిస్తామన్నారు. ముఖ్యంగా ఈ పండగలో గిరిజన వేషధారణలో మహిళలుంటారని, శీతల భవాని తల్లిని పంటలు బాగా పండాలని, పాడి పశువులు పెరగాలని పూజ చేస్తారన్నారు. అనంతరం గొర్రెలు, మేకలు, పశువులు వంటి వాటిని దాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జామ్లా, గోపాల్, కుమారస్వామి, ఈర, స్వామి, బాలు, తదితరులు, పాల్గొన్నారు.

అదుపుతప్పి బైక్ కిందపడడంతో.. ముగ్గురికి గాయాలు





నవతెలంగాణ-కొండపాక

బైక్ అదుపు తప్పి కింద పడిపోవడంతో ముగ్గురికి గాయాలైన ఘటన దుద్దేడ శివారులో సోమ వారం రాత్రి 11 గంటలకు జరిగింది.పూర్తి వివరాల్లోకి వెళ్తే.. జగిత్యాల జిల్లా ధర్మారం మండలం రాజంపల్లి గ్రామానికి చెందిన సమాన్, లక్ష్మన్, క్రాంతి అనే ముగ్గురు స్నేహితులు కలిసి బైక్‌పై హైదరాబాద్ వెళుండగా.. దుద్దెడ మూలమలుపు బైక్ అతివేగంతో అదుప్పి కింద పడింది. దాంతో సమాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మిగిలిన ఇద్దరికి స్వల్ప గాయలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కొండపాక 108 అంబులెన్స్ సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మహేందర్, పైలట్ శ్రీనివాస్ ఘటన ప్రాంతానికి వెళ్ళి క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స చేసి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అక్రమ నిర్బంధాలు ఆపాలి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన అంటూనే అక్రమ నిర్బంధాన్ని ప్రయోగిస్తుందని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని.. ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో మంగళ వారం రాష్ట్రవ్యాప్తంగా ఛలో హైదరాబాద్ నిర్వహిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమంగా నిర్బంధం ప్రయోగించి గజ్వేల్ నియోజకవర్గం వ్యాప్తంగా అరెస్టులు చేశారన్నారు. ఉదయం నాలుగు గంటలకే తన ఇంటికి వచ్చి అరెస్ట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన అంటూనే ప్రజలపై నిర్బంధం ఉండేది అంటూనే అరెస్టు చేసిందన్నారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని ఈఎస్ఐపిఎఫ్ చట్ట పరమైన సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలి

- బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షుడులి బొమ్మ సతీష్



నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

ఎన్నికలకు ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన సభలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బొమ్మ సతీష్ డిమాండ్ చేశారు. బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పార్టీ నాయకులతో కలిసి బీసీ కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బైరి శంకర్,కోడూరి నరేష్,దొంతుల సురేష్ బాసంగారి వెంకట్,యాదస్ రావు,కిరణ్ కుమార్,పాము పడిగే వేణు,గోపాల్,శ్రీనివాస్, ఎయిర్ టెల్ వెంకట్,లాకరసు కృష్ణ ,సాయి బాబా,దాబా నరేష్,కనక రాజు పాల్గొన్నారు.

ఇర్కోడు ఆదర్శ పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం



నవతెలంగాణ- సిద్దిపటరూరల్

మండల పరిధిలోని ఇర్కోడు తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం సాయి శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 500 మంది విద్యార్థులకు దంతాలను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రతిరోజు రెండుసార్లు దంతాలను శుభ్రపరుచ ఒకోవాలని దంతాల సమస్యలను మొదటి దశలోనే నిర్మూలించుకోవడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ సామా లేటి బుజ్జి బబు మాట్లాడుతూ.. సిద్దిపేట సాయి శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల పాఠశాలలో ఏర్పాటు పాఠశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన బుర్ర సురేష్ గౌడ్(33)గత కొన్ని రోజుల నుంచి మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో జీవితంపై విరక్తి చెంది.. మంగళవారం మధ్యాహ్నం సమయంలో ఇంట్లోని రేకులకు పెట్టిన ఇనుప పైపునకు చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై బాలరాజు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

మృతుని కుటుంబానికి మాజీ ఎంపీటీసీ పరామర్శ



నవతెలంగాణ-తొగుట

మండలంలోని వెంకట్రావుపేట గ్రామానికి చెందిన కేసు బాలరాజు అనారోగ్యంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ కంకణాల నర్సింలు మంగళ వారం రోజున మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి.. రూ. 3 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆదేశాల మేరకు.. మృతుని కుటుంబ సభ్యులుకు సాయం చేసినట్టు చెప్పారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తోడూగా ఉంటామని ఎంపీ హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఆయనతోపాటు వెంకటేశం, ఓలపు నారాయణ, బెజన బోయిన సత్తయ్య, బీమరి స్వామి, ప్రశాంత్ ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మెన్ రేసులో భూతపిల్లి లక్ష్మణ్...?



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

నారాయణఖేడ్ నియోజకవర్గంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవీని ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కల్పించారు. దాంతో పీఎస్ఆర్ టీంలో ఎన్నికల ముందు ముఖ్య పాత్ర పోషించిన భూతపిల్లి లక్ష్మణ్ ఈ చైర్మెన్ రేసులో ముందున్నట్టు చర్చలు జరుగుతున్నాయి. లక్ష్మణ్‌కే మార్కెట్ కమిటీ చైర్మెన్ ఇవ్వడం ఖాయమని లక్ష్మణ్ అనుచరులు కూడా డిమాండ్ చేస్తున్నారు. అంతకుముందు ఇతర సామాజిక వర్గాలకు చైర్మెన్ పదవీ ఉన్నప్పటికీ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గానికి ఈసారి అవకాశం కల్పించిందని కాంగ్రెస్ కార్యకర్తలు చెబుతున్నారు.

ప్రతీ రైతుకు రుణమాఫీ అయ్యేలా చర్యలు



నవతెలంగాణ-నర్సాపూర్

బ్యాంకుల నుంచి పంట రుణం పొందిన ప్రతి రైతుకు ప్రభుత్వం నుంచి రుణమాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని డీసీసీబీ డైరెక్టర్ బాన్సువాడ గోవర్ధన్ రెడ్డి అన్నారు. శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన మంగళవారం సోసైటీ బ్యాంకులో రైతు సంబరాల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో రోజులుగా రైతులు రుణమాఫీ కోసం ఎదిరి చూస్తుండగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రస్తుత ప్రజా పాలనలో రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయడం సంతోషకరమన్నారు. రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందకుండా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని, బ్యాంకు అధికారులను సంప్రదించాలని సూచించారు. శివ్వంపేట కో ఆపరేటివ్ బ్యాంకు బిల్డింగ్ అద్బు తంగా నిర్మింపజేసిన చైర్మన్ వెంకట్రాంరెడ్డిని అభినంది స్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ అసిస్టెంట్ మేనేజర్ కృష్ణాకర్ రావు, పీఏసిఎస్ సీఈఓ మధు యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- దాన్ బాస్కో పాఠశాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-నర్సాపూర్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలని కోరుతూ నర్సాపూర్ పట్టణంలోని డాన్ బాస్కో పాఠశాలకు చెందిన విద్యార్థులు పట్టణంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ఎస్బిఐ బ్యాంకు నుంచి ప్రారంభమై ప్రధాన రోడ్డు గుండా పాఠశాల వరకు నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి నర్సాపూర్ ఫైర్ ఆఫీసర్ ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా ఆయన చేతుల మీదుగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నర్సిరెడ్డి, ప్రిన్సిపాల్ మేఘన, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.



యూనిట్స్ పెట్టుకోవడానికి మహిళలు ముందుకు రావాలి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

మహిళా సంఘాలలోని మహిళలు ఆర్థికంగా రాణించాలంటే వివిధ రంగాల యూనిట్లను పెట్టుకునేందుకు మహిళలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి అన్నారు. హుస్నాబాద్ మండలంలోని పందిల్ల గ్రామంలో నాటుకోళ్ల పెంపకం మదర్ యూనిట్‌ను మంగళవారం సందర్శించారు. మహిళ సంఘాలను బలోపేతం చేసేందుకు అనేక రకాల యూనిట్‌లను ఎందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం హుస్నాబాద్‌లో మహిళా సంఘాలు నిర్వహించే క్యాంటీన్ కొరకు మున్సిపల్ కాంప్లెక్స్ విజిట్ చేశారు. హుస్నాబాద్‌లో కొత్తగా నిర్మించే ఆసుపత్రి బిల్డింగ్ పనులను పరిశీలించారు. బిల్డింగ్ పనులను నాణ్యత చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అక్కన్నపేట మండలంలోని అంతక పేట గ్రామానికి చెందిన బోయిని రమాదేవికి డైరీ పార్లర్ యూనిట్ కు లక్ష యాభై వేల రూపాయలు చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఆర్డిఓ రామ్ మూర్తి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, వెటర్నరీ ఎడి వెంకట్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రమేష్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు కరుణాకర్, వాసుదేవ్, ఏఎంమ్ శ్రీనివాస్, సీసీలు అశోక్ ,తిరుపతి, శివ, బిక్షపతి, రవీందర్, జితేందర్ మండల సమాఖ్య అధ్యక్షులు వాణి, మమత, వీవోఏ లు శోభ, సంధ్య, మంగాదేవి, అంజలి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ కాని వారు వివరాలను తెలిపాలి



నవతెలంగాణ-మర్కుక్

రైతులు ఎవరైతే అర్హత ఉండి రుణమాఫీ కానీ వారు వివరాలను రైతువేదికలలో వివరాలను తెలపాలని మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి అన్నారు. రెండో విడత రుణమాఫీ సందర్భంగా మంగళవారం మర్కుక్ రైతు వేదికలో రైతులతో సమావేశం నిర్వహించారు. మండలంలో మొత్తం 630 మంది రైతులకు ఈ దఫాలో రుణమాఫీ అయిందని వ్యవసాయ అధికారి తెలిపారు.

రైతు భీమాకు దరఖాస్తు నమోదుచేసుకోవాలి

మండలంలోని ఎర్రవల్లి, మర్కుక్, దామరకుంట రైతు వేదికల్లో 2024 సంవత్సరానికిగాను రైతుబీమా నమోదు కార్యక్రమాన్ని వ్యవసాయ విస్తరణ అధికారులు చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి టి .నాగేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రైతు బీమా పథకం లో కొత్తగా పట్టాదారు పాసు బుక్కులు వచ్చినవారు.. రైతుబీమా నమోదు కాని రైతులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 18 నుంచి 59 ఏండ్ల లోపు వయస్సు గల పట్టాదారులు అర్హులన్నారు. బీమాలో నామినిని మార్చుకోవాలనకుంటే వెంటనే వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రజనీకాంత్, విష్ణువర్ధన్, భాను శ్రీ ,తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలని తహసీల్దార్‌కు వినతి



నవతెలంగాణ-అక్కన్నపేట

మండలంలోని గుబ్బడి గుట్ట దగ్గరలోని బంజారాహిల్స్ కాలనీ వెనకాల ఉన్న మూడెకరాలు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, అందులో పత్తి పంటను వేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ అనంతారెడ్డికి బీజేవైఎం నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములను ఎవరు కబ్జా చేసిన ఊరుకునేది లేదన్నారు. చట్ట ప్రకారం సర్వే చేసి.. ఆ భూమి ప్రభుత్వానికి చెందితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ణకంటి నరేష్, బీజేపీ అక్కన్నపేట మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, సీనియర్ నాయకులు మోహన్ నాయక్, కేశ్ నాయక్ తండ మాజీ సర్పంచ్ రవి నాయక్, బీజేవైఎం అక్కన్నపేట మండల అధ్యక్షుడు సలేంద్ర తిరుపతి, ఉపాధ్యక్షుడు జగదీశ్వర చారి తదితరులు పాల్గొన్నారు.

సంపాదించిన దాంట్లో కొంత సాయం చేయాలి



నవతెలంగాణ-నంగునూరు

సంపాదించిన దాంట్లో కొంత పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఖర్చు చేయాలని ప్రముఖ న్యాయవాది ఉప్పర మల్లేశం కోరారు. తన స్వగ్రామమైన బద్దిపడగ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం డిక్షనరీలు, అట్లాసు, జామెట్రీ బాక్సులు ,పెన్నులు, పెన్సిళ్ళు శృతి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో పంపిణీ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజజ తాను చిన్నతనంలో చదువుకునేందుకు చాలా కష్టాలు ఎదుర్కొన్నానన్నారు. చదువొక్కటే అన్ని కష్టాలను గట్టెక్కిస్తుందన్నారు. తాను ఎదుర్కొన్న కష్టాలు దృష్టిలో ఉంచుకుని పేద విద్యార్థులకు తన కష్టార్జితం నుంచి కొంత వెచ్చించి విద్యా సామగ్రిని అందిస్తున్నామన్నారు. అందుకోసం తన కూతురు స్మారకార్థం శృతి పూలే ఫౌండేషన్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్. ఎం పద్మ మాజీ ఎంపీటీసీ జోత్స్న , లయ పూలే తదితరులు పాల్గొన్నరు.

భవాని ఆలయ హుండీ రూ.50లక్షల 28వేలు



నవతెలంగాణ-పాపన్నపేట

ప్రసిద్ధి చెందిన ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయ హుండీ మంగళవారం డీసీ కృష్ణ ప్రసాద్ ఇన్స్పెక్టర్ రంగారావు ఆధ్వర్యంలో లెక్కించారు. 70 రోజులకు గాను రూ.50లక్షల, 28 వేల, 595లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. మిశ్రమ బంగారం 84 గ్రాములు వెండి 2 కిలోల 625 గ్రాములు గాను వచ్చినట్లు తెలిపారు. డీసీ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ డబ్బులను బ్యాంకులో జమ చేస్తామన్నారు. దేవాలయ అభివృద్ధికి ఉపయోగపడే విధంగా వినియోగిస్తామని చెప్పారు. హుండీ లెక్కింపు శ్రీ వెంకట అన్నమాచార్య ట్రస్ట్ సేవాసమితి సభ్యులు కరీంనగర్ 115 సభ్యులుతో లెక్కించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బాలగౌడ్, ధర్మకర్తలు భూషణం, మోహన్ రావు మనోహర్, కిష్టయ్య, వెంకటేశం, పాపన్నపేట పోలీస్ సిబ్బంది, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-సిద్దిపేట

రైతులకు లక్షా యాభై వేల రూపాయలు రుణమాఫీ చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ.. ఆయన చిత్రపటానికి ఎస్సీ సెల్ డిపార్ట్మెంట్, కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకంచేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ రైతుల పార్టీ అని, పేదల పార్టీ అన్నారు. ఆగస్ట్ చివరిలోపు పూర్తిగా రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం ఖాయమన్నారు. హరీశ్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాస అంజయ్య, మార్క సత్తీష్, అర్బన్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిక్షపతి, కాంగ్రెస్ నాయకులు నరహరి, వడ్ల కొండ రవీందర్ గౌడ్, కొదాడి రమేష్, పుట్ల యేసు, రాజేష్, నర్సింలు, కుంచెం రవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల బీజేపీ ఉపాధ్యక్షుడిగా సిద్ధిరాంరెడ్డి



నవతెలంగాణ-నిజాంపేట

మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ సమక్షంలో నిజాంపేట గ్రామానికి చెందిన పప్పుల సిద్ధరామిరెడ్డిని మండల ఉపాధ్యక్షులుగా నియమించారు. కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ సమక్షంలో నిజాంపేట గ్రామ వాసి అయిన పంజా బాబుని కిసాన్ మోర్చా మండల అధ్యక్షునిగా నియమించారు. పప్పుల సిద్ధరాంరెడ్డి. పంజ బాబులు మాట్లాడుతూ పార్టీ మాపై నమ్మకంతో మాకు ఇచ్చిన పదవులను బాధ్యతను పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అలాగే మాకు ఈ బాధ్యత ఇచ్చిన జిల్లా మండల శాఖలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి మహంకాళి నరేష్ , తదితరులు పాల్గొన్నారు.